18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 7 ఏప్రిల్ 2025 | పేజీలు 11

## భద్రాద్రి రాముడికి పట్టు వస్త్రాలు సమర్పించిన టీటీడీ చైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలంలో సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకుని స్వామి, అమ్మవారికి ఆదివారం టీటీడీ చైర్మన్ బీఆర్.నాయుడు పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం టీటీడీ తరుపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ముందుగా భద్రాచలం ఆలయం వద్దకు చేరుకున్న టీటీడీ ఛైర్మన్‌కు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఈఓ ఎల్.రమాదేవి ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం టీటీడీ ఛైర్మన్ దంపతులు సీతారాముల కల్యాణంలో పాల్గొన్నారు. అంతకు ముందు స్థానిక ఐటీసీ అతిథి గృహం వద్ద టీటీడీ చైర్మన్ ను తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కలెక్టర్ జితేష్ పాటిల్‌లు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బొక్కసం ఇన్‌చార్జ్ గురురాజ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ప్రాణానికి రక్ష.. హెల్మెట్

ప్రమాదాలు జరుగుతాయని తెలిసిన హెల్మెట్ ధరించని కుర్రకారు




రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్న ద్విచక్ర వాహనదారులే హెల్మెట్ల ధరించకపోవడం ద్వారా, నిర్లక్ష్యంగా వాహనాన్ని తోలడం వలన రోడ్డు, ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికంగా మృత్యువాత పడుతున్నారు. అదే హెల్మెట్ ధరించి వాహనము నడిపినట్లయితే ప్రమాదాలు జరిగినప్పటికీ మృత్యువు నుంచి బయటపడవచ్చు. హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చు చిన్న చిన్న విషయాన్ని విస్మరించి అనేకమంది వాహన చోదకులు అజాగ్రత్తతో ప్రయాణిస్తున్నారు.

**హెల్మెట్ వాడకపోయినా మమ్మల్ని అడిగే వారు ఎవ్వరూ లేరు**

**పోలీసులు ఎంత చెప్పినా వినని ద్విచక్ర వాహనదారులు**

**100 మంది ద్విచక్ర వాహనదారుల్లో 10 మంది కూడా హెల్మెట్ లను వాడడం లేదు.**

**బిడ్డల మీద ప్రేమతో తల్లిదండ్రులు ఎక్కువ హార్స్ పవర్ ద్విచక్ర వాహనాలను కొనిస్తున్నారు**

**హై స్పీడ్ ద్విచక్ర వాహనాల వల్ల ఎదుటివారికి ప్రాణాలకు ముప్పు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

రోడ్డు ప్రమాదాలలో మరణాల సంఖ్య పెరగడానికి వాహన చోదకులు హెల్మెట్ ధరించకపోవడమే కారణాలుగా నిలుస్తున్నాయి. ద్విచక్రవాహనాన్ని నడిపే వాహన చోధకులు ముందుగా హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతో ఉంది. హెల్మెట్ ధరించాలంటే అనేకమంది వాహన చోదకులు ఇబ్బందిగా ఫీలవుతుంటారు. కానీ ఎంత విపత్కర పరిస్థితులు వచ్చినప్పటికీ వాహనము నడిపేటప్పుడు మాత్రం హెల్మెట్ ధరించడం మంచిదన్న విషయం గుర్తుంచుకోవాలని హెల్మెట్ మీతోడుంటే ప్రమాదాలు జరిగినప్పటికీ స్వల్ప గాయాలతో బయటపడవచ్చు. హెల్మెట్ పెట్టుకోకపోవడంతో ప్రమాదాలకు గురై ఆసపత్రులకు వేలు, లక్షల రూపాయలను చెల్లిస్తుంటారు. ఇటీవల ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ హైకోర్టు ఆదేశాలతో కేంద్రం తీసుకువచ్చిన కొత్త మోటార్ వాహనాల చట్టాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నారు. కొత్త నిబంధనల ప్రకారం ద్విచక్ర వాహనము వెనుక కూర్చున్న వ్యక్తికి కూడా హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలి. హెల్మెట్ లేకుండా వాహనము నడిపితే రూ.1000లు జరిమానా, వెనుక కూర్చున్న వ్యక్తికి లేకపోయినా వెయ్యి రూపాయలు, భీమా లేకుండా వాహనం నడిపేతే రూ.2వేలు, రెండవసారి రూ.4వేలు, లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ.5లు, లైసెన్స్ లేని వారికి వాహనం ఇస్తే రూ.5వేలు,

మిగతా 8లో

## కోదండ రామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**



తిరుపతి కోదండరామ స్వామి వారి ఆలయంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారు జామున సుప్రభాతంతో స్వామి వారిని మేల్కొలిపి ఉదయం మూలవర్లకు అభిషేకం చేశారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు ఊంజల్ మండపంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి వారి మఠం నుండి అర్చకులు నూతన వస్త్రాలను తీసుకొని విమాన ప్రదక్షిణగా వచ్చి స్వామివారి

మిగతా 2లో



## వైభవంగా ధ్వజారోహణం

**కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి కోదండ రామస్వామివారి ఆలయంలో ఆదివారం ఉదయం ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభించారు. వేద పండితులు ఆలయంలో సకలదేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 8 నుండి 9 గంటల మధ్య వృషభ లగ్నంలో

మిగతా 8లో



### పాకాల పెద్ద చెరువు తెగిందా..

## ఆయకట్టు రైతులు, ప్రజల జీవితాలు గోవిందా..

**700 ఎకరాల ఆయకట్టు సాగు రైతులు, 50 గ్రామాల ప్రజల తాగునీటికి కటకట**

**నిద్ర వస్తలో ఇంజనీరింగ్ అధికారులు**

**గత ప్రభుత్వ హయాంలో అంత మాయ**

**నాని ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే చెరువు అభివృద్ధికి కమిటీ ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చెరువు పూర్వవైభం తేవాలని**

**ఆయకట్టు రైతులు, స్థానిక ప్రజల విజ్ఞప్తి**

**పాకాల, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో తలమానికమైన రాయల్ చెరువు తరువాత అతిపెద్ద చెరువు పాకాల మండల పరిధిలోని సామి రెడ్డి పల్లి గ్రామ పంచాయతీకి చెందిన పాకాల పెద్ద చెరువు. పేరుకే పాకాల పెద్ద చెరువు. అభివృద్ధి అనేది ఎక్కడ కంటికి కనపడదు. చెరువు చుట్టూ ఎక్కడ చూసినా ముళ్లపొదలు. గుంతలు, మిట్టలు రంధ్రాలు. చెరువుని నాలుగు వైపుల చూడాలంటే సాహసించాల్సిందే. గతప్రభుత్వ హయాంలో చెరువుని అభివృద్ధి చేయకపోగా అభివృద్ధి చేస్తున్నట్లు నటిస్తూ మాయ చేసారు. వర్షం పడినప్పుడల్లా అడపాదడపా ఓ ట్రాక్టర్ మట్టి పోసి చెరువు అభివృద్ధిని నిర్వీర్యం చేశారు. భారీ వర్షాలు వచ్చినప్పుడల్లా చెరువు ఆయకట్టు రైతులు, కౌలు రైతులు చెరువు ఆయకట్టు స్థానిక 50 గ్రామాలకు చెందిన ప్రజలు గుండెలను అరిచేతుల్లో పెట్టుకుని బ్రతకాల్సిన దయనీయ పరిస్థితి. భారీ వర్షాలకు చెరువు నిండిందా ప్రజల జీవితాలు గోవిందా. అంతే కాకుండా ఎవరి పొలం ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఏర్పడి అంతా ఎడారిగా మారుతుంది. అంతేకాకుండా

మిగతా 2లో



# కోదండ రామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)



మంగాళవర్లకు, ఉత్సవర్లకు సమర్పించారు. ఆ తరువాత శ్రీరామ జన్మ పురాణం, ఆస్థానం నిర్వహించారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీరామచంద్ర మూర్తి తన ప్రియభక్తుడైన హనుమంత వాహనాన్ని అధిష్టించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షిస్తారు ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ ముని శంకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉరుసు విజయవంతనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** గత తొమ్మిది ఏళ్లుగా నిలిచిపోయిన హజరత్ అమీర్‌షావలీ



గంధమహోత్సవాన్ని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని మాజీ ఎంపీ, దర్గా కమిటీ చైర్మన్ నెలవల సుబ్రమణ్యం అన్నారు. ఉరుసు విజయవంతనికి కృషిచేసిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అమీర్‌షావలీ గంధమహోత్సవం విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో దర్గా ఆవరణంలో దర్గా కమిటీ సభ్యులు, నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. దర్గా కమిటీ సభ్యులు మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యంతో పాటు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, టీడీపీ యువనాయకులు నెలవల రాజేష్‌లను శాలువలతో సత్కరించారు. అనంతరం నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ మత సామరస్యాలకు ప్రతీకగా నిలిచే అమీర్‌షావలీ గంధమహోత్సవం తొమ్మిదేళ్ల తర్వాత ఎటువంటి అవరోధాలు లేకుండా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ గంధమహోత్సవాన్ని విజయవంతం నిర్వహించేందుకు కృషిచేసిన కమిటీ సభ్యులు, నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైలారి రాజశేఖర్, నానబాల సుబ్బారావు, బిరదవాడ నారాయణ, సుధీర్‌రెడ్డి, చేవూరు చెంగయ్య, సుధీర్, హాజీ నిజాముద్దీన్, దొర్నాదుల గోపాల్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ దినోత్సవం వేడుకలు

### జెండా ఆవిష్కరించిన బీజీ పాల్యం తేజోవతి

**రేణిగుంట మేజర్‌న్యూస్:** రేణిగుంటలో భారతీయ జనతా పార్టీ 45వ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. రేణిగుంట మండలం కెఎల్ఎం హాస్పిటల్ కూడలి లో ఆదివారం వన్నెకుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ జి పాల్యం తేజోవతి ఆధ్వర్యంలో బిజెపి జండాను ఆవిష్కరించి ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ నవమి సందర్భంగా



సీతారాముల చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తేజోవతి మాట్లాడుతూ ప్రపంచంలో హిందుత్వం కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం భారతదేశ దినదిన అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రమణారెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి వేణు, ఇందు కుమార్ రెడ్డి శివకుమార్ రెడ్డి సుమతి బాలాజీ సురేష్ రాజశేఖర్, అపర్ణ, సాయి, బాలాజీ జనసేన నాయకులు శంకర్, మోహన్ పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక: కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో, డివిజనల్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి ప్రారంభించి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహణ ఉంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో అందరు జిల్లా అధికారులు కలెక్టరేట్ నందలి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి, అలాగే డివిజన్, మండల కేంద్రాల్లో పీజీఆర్ఎస్ కు సంబంధిత అన్ని శాఖల అధికారులు ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు తప్పక హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పాకాల పెద్ద చెరువు తెగిందా.. ఆయకట్టు రైతులు, ప్రజల జీవితాలు గోవిందా..

(మొదటిపేజీ తరువాయి)



700 ఎకరాల ఆయకట్టు సాగు రైతులు , 50 గ్రామాల ప్రజల తాగునీటికి కటకట ఏర్పడడంతో పాటు వారి జీవితాలు తారు మారు అయ్యా అవకాశం ఉందని చెప్పక తప్పదు.. నేడు భారీ వర్షాలు వచ్చాయంటే కట్ట ఏ సమయంలో తెగుతుందో ఎవరికి తెలియని అయోమయ పరిస్థితి. అంతేకాకుండా చెరువుకు ఉన్న నాలుగు పక్కల తూములు, సామి రెడ్డి పల్లి గ్రామ వైపు ఉన్న మొర కట్టడం కూడా గత వర్షాలకు కొట్టుకు పోయింది. గతంలో ఎవరు వాటిని మరమ్మతులు చేసిన పాపాన పోలేదు. చెరువుకు చుట్టుపక్కల నుండి చిన్న గుంటలు వాగులు వంకల వాగుల నుండి వచ్చిన నీరు చెరువు లో నిల్వ ఉండక కట్ట రంధ్రాల గుండా వృధాగా నీరు వెళ్లిపోతుంది. చెరువు అభివృద్ధికి నోచుకోక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన తయారు కావడం బాధాకరమని రైతులు, కౌలు రైతులు స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు రాయల చెరువు తరువాత పాకాల పెద్ద చెరువు అందాలను చూసేందుకు ఉమ్మడి చిత్తూరు తిరుపతి అన్నమయ్య జిల్లాల ప్రజలు పెద్ద సంఖ్యలో చిన్న పెద్ద తేడా లేకుండా వచ్చేవారు. ఆ పరిస్థితి నేడు కనిపించలేదు. నేడు పాకాల పెద్ద చెరువు పరిస్థితి ఎక్కడ చూసినా ముళ్లపదలు కంపలతో నిండిపోయింది. కనీసం చెరువు కట్టపై ఆయకట్టు రైతులు కౌలు రైతులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వెళ్లాలంటే సాహసించాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది. కనీసం కట్టపై నడకదారి కూడా కనబడదు.ఒకప్పుడు సామిరెడ్డిపల్లి బండ పాకాల తోటపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అటువైపు ఉన్న పాకాల చేనుగారిపల్లి సాక్షాత్ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి భక్తులు కట్టపై నిత్యం నడిచి వెళ్లేవారు. అంతేకాకుండా సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో పెళ్లిళ్లు కూడా జరిపించుకునేవారు. ఆ స్థాయిలో ఉన్న కట్ట గత ప్రభుత్వాలు నిర్లక్ష్యాల వల్ల అసలు



కట్టపైన ఉన్న రహదారి పూర్తిగా గుంతలు మిట్టలు ముళ్లపొదలతో నిండిపోయింది. అసలు చెరువు అభివృద్ధిని గురించి ఏనాడు సంబంధిత మండల ఇంజనీరింగ్ అధికారులు గానీ గ్రామ పంచాయతీకి సంబంధించిన సిబ్బంది గానీ చెరువు అభివృద్ధిని గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. అసలు పాకాల పెద్ద చెరువు ఎక్కడ ఉంది అనేది కూడా గత ప్రభుత్వంలోని కొంతమంది ఇంజనీరింగ్ అధికారులు పంచాయితీ సిబ్బందికి కూడా తెలియదంటే ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. గత ప్రభుత్వంలో పేరుకు మాత్రమే పంచాయితీ అధికారులు సిబ్బంది ఇంజనీర్లు పనిచేస్తూ అందిన కాడికి ప్రభుత్వ నిధులను దోచుకుంటూ సొంత ప్రయోజనాల కోసం పాకులాడుతూ చెరువు అభివృద్ధిని గాల్లోకి నెట్టారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పాకాల చెరువు అభివృద్ధిపై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక దృష్టి పెట్టారు. మొదటగా గ్రామపంచాయతీలపై అభివృద్ధి దృష్టి పెట్టి గ్రామాల్లో పంచాయతీల్లో ప్రజలకు అవసరమైన తాగునీరు, సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు, పరిశుభ్రత ఆరోగ్యానికి అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్న విషయం అందరికీ విధితమే. ఈ నేపథ్యంలో మొదటగా ఎమ్మెల్యే నాని పాకాల పెద్ద చెరువు అభివృద్ధికి ఓ కమిటీ వేసిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుంది. పాకాల పెద్ద చెరువు అభివృద్ధిపై కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక దృష్టి పెట్టి పాకాల పెద్ద చెరువుకు పూర్వ వైభవం తెస్తారని,తేవాలని పాకాల పెద్ద చెరువు ఆయకట్టు దారులు రైతులు కౌలు రైతులు చుట్టుపక్క 50 గ్రామాలకు చెందిన ప్రజలు స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. మొదటగా పాకాల చెరువు కట్టను కాస్త వెడల్పు చేసి రహదారిగా మార్చి చుట్టు పక్క గ్రామాలకు కట్టపై రహదారి మార్గం ఏర్పాటు చేయడంతో పాటు చెరువు అభివృద్ధికి జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే నాని ప్రత్యేక దృష్టి పెట్టి ప్రత్యేక నిధులు మంజూరు చేసి పాకాల పెద్ద చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చిత్తూరు తిరుపతి అన్నమయ్య జిల్లాల ప్రజలతో పాటు పాకాల మండలం పంచాయతీ చెరువు ఆయకట్టు రైతులు కౌలు రైతులు స్థానిక ప్రజల మన్ననలను పొందుతారని మనమందరం ఆశిద్దాం.

# ఘనంగా పులివర్తి వినిల్ జన్మదిన వేడుకలు

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:**



బంగారుపాళ్యం మండల కేంద్రంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కుమారుడు పులివర్తి వినిల్ జన్మదిన వేడుకలను రాష్ట్ర గ్రానైట్ కార్యదర్శి మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బంగారుపాళ్యం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు సిబ్బందికి దుప్పట్లో బ్రెడ్ పండ్లను పంపిణీ చేశారు. మోహన్ నాయుడు, మాట్లాడుతూ తన గురువు పులివర్తి నాని కుమారుడు పులవర్తి వినిల్ జన్మదిన సందర్భంగా స్థానిక బంగారుపాళ్యం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు దుప్పట్లో పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని పులివర్తి వినిల్ నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ప్రతి ఒక్కరు దీవించాలని కోరారు. టిడిపి నాయకులు హేమచంద్ర నాయుడు, సురేంద్ర నాయుడు, రవి నాయుడు, సీఐ కత్తి శ్రీనివాసులు, వెంకటాపురం తెలుగు యువత నాయకులు జ్ఞాను చౌదరి, వెంకటేష్, భగత్ చౌదరి, సిసింద్రీ, చరణ్, రిశిల్, పవన్, మధు, వేణు పాల్గొన్నారు.



## శ్రీరామ నవమి వేడుకల్లో టీడీపీ నాయకులు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని కోదండరామస్వామి ఆలయంలో ఆదివారం శ్రీ రామ




నవమి సందర్భంగా వాకాడు మండల టిడిపి కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, టీడీపీ నాయకులు విజయ శేఖర్ రెడ్డి, నంద గోపాల్ రెడ్డి,దోసకాయల కృష్ణమూర్తి, తిరుమూరు శ్రీనివాసులు రెడ్డి, చంద్రయ్య, నెల్లూరు సుధాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, పలువురు నాయకులు శ్రీరాముని దర్శించుకున్నారు. పూజారి హారతులు అభిషేకాలు నిర్వహించారు.



## సీతారాములను తాకిన సూర్యకిరణాలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని బాలిరెడ్డిపాళెం గ్రామంలోని పట్టాభిరామాలయంలో శ్రీరామనవమి పర్వదిన శుభవేళ ప్రభాతకాల అర్చన అనంతరం సీతారాములను సూర్యకిరణాల అభిషేకించాయి. ఆలయ ప్రధానఅర్చక స్వామి దీవి అనంతబాబు మాట్లాడుతూ ఇక్ష్వాకు వంశ కులదైవమైన సూర్యభగవానుని కిరణములు శ్రీరామనవమి వేళ సీతా రాములను స్పృశించడం ఆధ్యాత్మికంగా చాలా అద్భుతమైన విషయమని స్వామివారిని దర్శించుకోవడం వలన అనేక రకాలైన పాపాలు తొలగిపోతాయని శాస్త్రాలలో చెప్పబడి ఉన్నాయన్నారు. ఆలయ ధర్మకర్త,వాకాడు సొసైటీ మాజీ చైర్మన్ కొడవలూరు దామోదరరెడ్డి విశేష పూజలను నిర్వహించారు. భక్తులు అశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**కోట, మేజర్‌న్యూస్:** పట్టణంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ కోట మండలం మాజీ అధ్యక్షులు సారంగం రమేష్ బాబు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలకు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. రమేష్ బాబు మాట్లాడుతూ 1980లో భారతీయ జనతా పార్టీ స్థాపించబడిందన్నారు.



బీజేపీ దేశములోని హిందూ అధికసంఖ్యాక వర్గ మత సాంఘిక, సాంస్కృతిక విలువల పరిరక్షణను ధ్యేయంగా స్థాపించబడిందన్నారు. సాంప్రదాయ సాంఘిక నియమాలు, దృఢమైన జాతీయరక్షణ బీజేపీ భావజాలమన్నారు. అటల్ బీహారి వాజపాయి, అద్వానీ, నాయకత్వంలో బీజేపీకి బలమైన పునాదులు పడ్డాయన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో లోక్ సభ ఎన్నికల్లో 303 స్థానాల్లో విజయం సాధించింది. నరేంద్ర మోడీ నాయకత్వంపై నమ్మకంతో దేశ ప్రజలు మళ్లీ పట్టం కట్టరన్నారు. 2024లో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించిందన్నారు. రాబోయే 25 సంవత్సరాలలో దేశంలో బీజేపీ పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బీసీ నాయకులు వెంకయ్యగౌడ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బీజేపీ అభిమానులు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** బీజేవైఎం ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్టీ కాలనీలో బిజెపి ఆవిర్భావ



దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఆదివారం ఉదయం కాలనీలో బిజెపి జెండాను ఎగరవేసి అక్కడి గిరిజనులతో కార్యక్రమం నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో దేశ ప్రజలకు మంచి పరిపాలనను అందిస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు మధ్యతరగతి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ భారతదేశాన్ని విశ్వ గురువుగా చేయాలని ముందుకు వెళుతుందన్నారు. ఎస్టీ కాలనీలోని ప్రజలకు చిన్న పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం నగర అధ్యక్షులు శివశంకర్, ప్రధాన కార్యదర్శి ప్రణయ్, బీజేవైఎం నాయకులు ప్రసాద్, నవీన్, బిజెపి అభిమానులు వసంత్, చైతన్య, అశోక్ పాల్గొన్నారు.

## భాస్కర్‌ను సన్మానించిన వడ్డెర సంఘం నాయకులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఇటీవల పలమనేరు బార్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎల్ భాస్కర్ ని సీనియర్ టిడిపి వాల్మీకి సంఘ నాయకులు విశ్రాంతి డిఎస్పీ సుకుమార్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గ వాల్మీకి నాయకులు నాగరాజా రాజశేఖర్ రెడ్డప్ప శ్రీనివాసులు కృష్ణ సంఘ నాయకులు అందరూ కలిసి ఎల్ భాస్కర్ ని సన్మానించారు ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ ఇక అందరూ ఏకమై వాల్మీ కులను ఎస్టీ లుగా పునరుద్ధరణ చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానించారని ఆ బిల్ ఇంతవరకు అమలు కాలేదని ఇప్పటికైనా మా వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుచున్నామన్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా స్థాపించిన పార్టీ బీజేపీ

### ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమం, దేశ నిర్మాణం కోసం అంకితమై, కోట్లాది కార్యకర్తల సంఘీ భావంతో అవతరించిన పార్టీ బీజేపీ అని గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు కే.దయాకర్ పేర్కొన్నారు. ఆదివారం గూడూరు అర్బన్ పార్టీ కార్యాలయంలో బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కమిటీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి వేడుకలను నిర్వహించారు. అనంతరం పట్టణ పురవీధుల్లో భారతీయ పార్టీ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు దయాకర్ మాట్లాడుతూ కీర్తిశేషులు దివంగత ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి, ఎల్‌కె అద్వానీలు భారతీయ జనతా పార్టీని ప్రజల ఆశయాలుకు అనుగుణంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, జాతీయ అధ్యక్షులు నితిన్ గడ్కారీ, అమిత్ షాలు పార్టీని ప్రపంచంలోనే అన్ని పార్టీల్లో కల్లా ముందంజలో ఉండేవిధంగా తీసుకెళ్తున్నారని కొనియాడారు. గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపకుల సేవలు దేశానికి మరువలేవన్నారు.



గూడూరు అర్బన్ మండల మాజీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ దేశ సేవకు అంకితమైన పార్టీ భారతీయ జనతా పార్టీ అని పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమం దేశ రక్షణ ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన సాగిస్తున్నారని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతీయ జనతా పార్టీ నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గుంజి శ్రీనివాసరావు, సురేష్ బాబు, కె నరేంద్ర, జీవీ నాయుడు, పరుచూరి బాలకృష్ణగౌడ్, ఎం.రవీంద్ర బాబు, వెంకటేష్ యాదవ్, ఎం సునీల్ కుమార్, సిహెచ్ నిరంజన్, గుంజి ప్రేమ సుందర్, సిహెచ్ శివ, ఏ అమర్నాథ్, రావుల సీనయ్య గౌడ్, వై సిద్ధారెడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చిట్టమూరు మండలం కొత్తగుంటలో ఆ పార్టీ మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, శుభాకాంక్షలు తెలియజేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ జాతీయవాద భావం, సైద్ధాంతిక నిబద్ధత, సేవానిరతితో ప్రజల మన్ననలు అందుకుంటూ, అప్రతిహత విజయాలు సాధిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతాపార్టీ అవతరించిందని పేర్కొన్నారు.పార్టీని ముందుకు నడిపించడమే కాకుండా దేశఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసి, అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్ళుతున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో విప్లవాత్మక మార్పులు,చేపడుతున్న సంక్షేమ పథకాలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మర్రి రమణయ్య, మాజీ జడ్పిటిసి సభ్యులు వంకా రమణయ్య, యువ నాయకులు పేట నరేష్ రెడ్డి, పోలుదాసు ముత్యాలయ్య, పల్లం వెంకటయ్య, ఎంబటి రమణయ్య, దువ్వూరు భాను వర్ధన్ రెడ్డి, కంటేపల్లి మస్తానయ్య,మాకాని రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కల్యాణం

**గూడూరు, మేజర్‌న్యూస్:** శ్రీరామా నవమి సందర్భంగా ప్రధాన ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రంలోని కోదండ రామాంజనేయ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా వరగలి కోదండరామస్వామి ఆలయం, కడివేడు రాయాలయం, కలవకొండ గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తమ్మిన పట్నం గ్రామంలో వెలిసియున కోదండ రామస్వామి దేవస్థానములో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు సందర్భంగా మూడవరోజు కోదండ రామస్వామి, సీతమ్మ తల్లికి కల్యాణం అత్యంత వైభవముగా నిర్వహించారు. స్వామి వారికి పట్టు వస్త్రాలను ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోటా సతీష్ యాదవ్, కార్యనిర్వహణాధికారి వి.గిరికృష్ణ సమర్పించారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం నుండి తమ్మినపట్నంలోని ఆలయంకి ముత్యాల తలంబ్రాలు పంపించారు. ఈ కల్యాణంలో భక్తులు వేలసంఖ్యలో పాల్గొని స్వామి వారి అక్షింతలు స్వీకరిచారు. అన్నప్రసాద వినియోగం జరిగింది.





# ఘనంగా టీఎంఆర్ స్నాతకోత్సవం వేడుకలు

### ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మెడల్స్ బహూకరణ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తగుంటలోని తంబిరెడ్డి మనోహర్ రెడ్డి ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థల స్నాతకోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహిం చారు. టిఎంఆర్ కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి, డైరెక్టర్ విజయలక్ష్మిల ఆధ్వర్యంలో వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎవరి శక్తి, సామర్థ్యాల మీద వాళ్లకు నమ్మకం ఉండేలా, విజయం సాధించాలన్న సంకల్పంతో విద్యార్థి దశలో క్షేత్రస్థాయి నుండి అభినందించి ప్రోత్సహిస్తే, ఉన్నత స్థితికి చేరుకోవాలన్న ఆశయంతో ప్రాథమిక స్థాయిలో స్నాతకోత్సవం వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలన్న ఉద్దేశంతో ప్రాథమిక స్థాయిలోనే యూకేజీ నుండి 5వ తరగతి విద్యార్థులకు మోటివేషన్‌లో భాగంగా స్నాతకోత్సవం వేడుకలను నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు, మెడల్స్‌లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. యూకేజీ నుండి 5వ తరగతి వరకు ఆయా తరగతుల్లో ప్రతిభ కనబరిచి, మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి మెమెంటో, మెడలను ప్రధానం చేశారు. స్నాతకోత్సవం వేడుకల సందర్భంగా చిన్నారులచే నృత్యాలు, ఆటలు, పాటలు కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ రకాల వస్త్రధారణలతో హాజరైన చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రహంతుల్లా, మేనేజర్ ఆశ శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# శ్రీవారి ఆలయంలో ఘనంగా శ్రీరామనవమి ఆస్థానం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం శ్రీరామనవమి ఆస్థానాన్ని పురస్కరించుకొని శ్రీసీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రములు, దివ్యప్రభందములోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**శ్రీరామనవమి ఆస్థానం:** ఆ తరువాత రాత్రి 9 నుండి 10 గంటల నడుమ బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహించారు. అదేవిధంగా ఏప్రిల్ 7వ తేది శ్రీరామ పట్టాభిషేకాన్ని పురస్కరించుకుని రాత్రి 8 నుండి 9 గంటల నడుమ బంగారు వాకిలి చెంత ఆలయ అర్చకులు శ్రీరామ పట్టాభిషేక ఆస్థానాన్ని నిర్వహించారు.

# వైభవంగా సీతారాములు కళ్యాణం : ఈఓ టీ బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సీతారాములు కళ్యాణం వైభవంగా జరిగింది. శ్రీకాళహస్తి పట్టణం నెహ్రూ వీధి రామ మందిరంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మూల విరాట్టుకు విశేష అభిషేక పూజలు నిర్వహించారు. పట్టాభి రామస్వామి స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను కొలువు దీర్చి విశేష అలంకారాలు చేశారు. వేద పండితులు ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణలు నడుమ శ్రీ సీతారాములు కళ్యాణం అత్యంత వేడుకగా వైభవంగా జరిపారు.. జానకి రాములు కళ్యాణం తిలకించి భక్తులు ఆనందంతో పరవశించారు. కల్యాణోత్సవం అనంతరం మహిళా భక్తులకు సౌభాగ్య వాయనంను పంపిణీ చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ పూజాది కార్యక్రమాల్లో కార్యనిర్వాహన అధికారి టి బాపిరెడ్డి. ఎన్ ఆర్ కృష్ణారెడ్డి. తెలుగుదేశం పార్టీ నాయకులు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొలా ఆనంద్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు ఆలయ అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## తుమ్మలగుంటలో వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

**- పట్టువస్త్రాలు సమర్పించిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులు**

తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్: రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధ్ధిలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలు అంగరంగవైభవంగా సాగాయి. ముందుగా స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి దైనందిన పూజా కైంకర్యాలను జరిపించారు. అనంతరం గర్భాలయంలోని శ్రీసీతారామ సమేత లక్ష్మణ ఆంజినేయస్వాముల ఉత్సవ మూర్తులను బయటకు తీసుకువచ్చి అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రధాన ఆలయం ముందు ఏర్పాటు చేసిన వివాహ మండపానికి ఉత్సవమూర్తులను తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పీఠలపై కొలువు దీర్చారు. అనంతరం విశ్వక్సేనారాధన, గణపతి పూజలతో కల్యాణోత్సవ ఘట్టాన్ని ప్రారంభించారు. అనంతరం రక్షాబంధనాలను శ్రీరామ, సీతాదేవిల ఉత్సవమూర్తుల ముంజేతులకు ధరింపచేసిన అర్చకస్వాములు శాస్త్రోక్తంగా వివాహ తంతును జరిపించారు. వేదపండితుల మంత్రాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల శ్రీరామ నామ స్మరణల మద్యన శ్రీసీతారాముల కల్యాణం కన్నులపండువుగా సాగింది. ముత్యాల తలంబ్రాలను రామయ్య, సీతమ్మల తలపై పోసిన అర్చకస్వాములు పూలమాలలు చేతబట్టుకుని ఆడుతూ ఆనందంగా కల్యాణ ఘట్టాన్ని జరిపించారు. అంతకు ముందు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించగా తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కల్యాణోత్సవంలో పాలుపంచుకున్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారికి వెండి కిరీటం బహూకరణ



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండలంలో వెలసిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి రూ.27600 విలువ చేసే 213 గ్రాముల వెండి కిరీటం, సారెను దాతలు బహుకరించారు. తిరుపతికి చెందిన పుట్టా శిరీషా, సంగి నరసింహులు దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి రొంపిచెర్ల లోని ముత్యాలమ్మ అమ్మవారికి వెండి కిరీటాన్ని, సారెను ఆలయ అర్చకులు గుణశేఖర్ కు అందజేశారు. వారు చంద్రగిరి, తిరుపతి రూరల్ మండలాల్లో పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్నారు. వెండి కిరీటాన్ని సారెను బహుకరించిన దాతలకు ఆలయ అర్చకులు గుణశేఖర్ ఆలయ మర్యాదలతో పూజలు చేసి, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

## డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజుకు ఘన స్వాగతం పలికిన టిడిపి , క్షత్రియ సంఘం నాయకులు

**పుంగనూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కర్ణాటక రాష్ట్రం రాజధాని బెంగళూరు జరుగుతున్న తెలుగు విజ్ఞాన సమితి సదస్సుకు శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ నేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా కెంపెగౌడ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో పుంగనూరు నియోజకవర్గంలో టిడిపి నాయకులు క్షత్రియ సంఘం నాయకులు లక్ష్మణ రాజు, పత్తి రాజు సుదర్శన్ రాజు, పురుషోత్తం రాజు ఆధ్వర్యంలోఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.



## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అమర్ దంపతులు**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరులో శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని బజారువీధిలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి దంపతులు పాల్గొని సీతారామాంజనేయ స్వామి వార్లను దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు వారిని ఆలయ మర్యాదలతో సన్మానించి తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు అమరనాథ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యంతో రాణించాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్వీ బాలాజీ, ఆర్బీసి కుట్టి, గిరిబాబు,సుబ్రహ్మణ్యం గౌడ్, క్రిష్ణ మూర్తి, మదన్, శ్రీధర్, కిరణ్, బిఆర్సి కుమార్, లోకేష్ ఆచారి తదితరులు ఉన్నారు.



## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని పలువురు ప్రముఖ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో ఏపీ హోమ్ శాఖామంత్రి వంగలపూడి అనిత, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల హోమ్ శాఖ మంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర, దేశ ప్రజలకు శ్రీరామ నావని శుభాకాంక్షలు తెలియజేశారు. పరిపాలన గురించి ఆలోచన చేయాలంటే శ్రీరామ చంద్ర మూర్తి పరిపాలన గురిచి తెలియాలని అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రామరాజ్యాన్ని స్థాపన చేసిందని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధికి విజన్ 2047 దీక్ష చేపట్టారని తెలిపారు. పీ4 విధానంలో బంగారు కుటుంబాలను అభివృద్ధిలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు తీసుకొస్తున్న అభివృద్ధికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చల్లని స్వామి వారి దయ ఉండాలని కోరుకున్నట్లు వెల్లడించారు.



# బీజేపీతోనే దేశ అభివృద్ధి సాధ్యం .. పార్టీ జిల్లా అధ్యక్షులు

**- చిత్తూరులో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ తోనే దేశ అభివృద్ధికి సాధ్యమని చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర నాయుడు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక మురుకంబట్టులో బిజెపి నార్త్ మండల అధ్యక్షులు జె సి లితిష్ చిన్ని ఆధ్వర్యంలో బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు విచ్చేశారు. ఈ క్రమంలో తొలత మురుకంబట్టు కూడలిలో బిజెపి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం చలివేంద్రం తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నార్త్ మండల అధ్యక్షుడు జెసి లితీష్ చిన్ని ఆధ్వర్యంలో మురుకం బట్టు లో గల పలు పార్టీలకు చెందిన వారు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగదీశ్వర నాయుడు మాట్లాడుతూ 1980 వ సంవత్సరం ఏప్రిల్ ఆరవ తేదీన పండిత్ దిన దయాల్ బిజెపిని స్థాపించారన్నారు. నాటి నుంచి ఇనేటి వరకు పార్టీ అంచలంచెలుగా ఎదుగుతూ దేశంలోనే అత్యధిక ప్రజాదరణ పొందిన పార్టీగా చోటు సంపాదించడం హర్షనీయం అన్నారు. అదే క్రమంలో ప్రస్తుత దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధి చెందిన దేశాలతో దీటుగా భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది, ఒక బలమైన శక్తి గా ఏర్పడిందన్నారు. రానున్న రోజులలో అఖండ భారతావని ప్రపంచం లోని అగ్ర దేశంగా అవతరించడం ఖాయం అన్నారు. అనంతరం చిత్తూరు నగర నార్త్ మండల అధ్యక్షుడు లితీష్ చిన్ని మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలు, నరేంద్ర మోడీ పాలన నచ్చి తాను ఐదు నెలల క్రితం బిజెపిలో చేరడం జరిగిందన్నారు. నార్త్ మండల పరిధిలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని పండిత్ దీన దయాల్ అంతోదయ అన్నదానం, పండిత్ జన దయాల్ చలివేంద్రం శిబిరాలను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇకపై వారానికి మూడు రోజులపాటు నార్త్ మండల పరిధి లోని వివిధ గ్రామాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కాగా ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు రవికుమార్, డాక్టర్ బాబు, మురుకంబట్టు బిజెపి నాయకులు చిన్ని, పార్టీ నాయకులు షణ్ముగం, గోకుల్ యాదవ్, లితిస్ చిన్ని కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## జిల్లా పర్యటన ముగించుకుని పీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ తిరుగు ప్రయాణం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటన ముగించుకుని ఆదివారం ఉదయం తిరుగుపయనమైన భారత ప్రధాన మంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శక్తికాంత్ దాస్‌కి రేణిగుంట విమానాశ్రయం నందు సాదర వీడ్కోలు పలికిన తిరుపతి జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్, జాయింట్ కలెక్టర్ శుభమ్ బన్సల్. ఈ సందర్భంగా భారత ప్రధాన మంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శక్తికాంత దాస్ కి జిల్లా కలెక్టర్ ఎంతో ప్రసిద్ధి గాంచిన ఏర్పేడు మండలం మాధవమాల ఉడ్ కార్వింగ్ ఆర్టిజాన్ క్లస్టర్ నందు తయారు చేయబడిన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమ జ్ఞాపికను, అలాగే శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ నందు తయారు చేయబడిన కలంకారి క్యాన్వాస్ ను అందించారు. ఉత్తమ హ్యాండీ క్రాఫ్ట్ ఉడ్ కార్వింగ్ అవార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రపంచ పర్యాటక దినోత్సవం – 2024 సందర్భంగా తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మాధవమాల హ్యాండీ క్రాఫ్ట్ ఉడ్ కార్వింగ్ ఎంపిక కాబడి ముఖ్యమంత్రి వర్యుల చేతుల మీదుగా అవార్డు పొందడం జరిగిందని, అలాగే జిల్లాలోని శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ వాటి ప్రాశస్త్యాన్ని కలెక్టర్ వివరించారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి సాదర వీడ్కోలు పలికిన కలెక్టర్, జేసీ

**– భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి కి ఏర్పేడు మండలంలో ప్రసిద్ధి గాంచిన మాధవమాల హ్యాండీ క్రాఫ్ట్ ఉడ్ కార్వింగ్ క్లస్టర్, శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్**

**– ప్రాశస్త్యాన్ని వివరించి శ్రీ వెంకటేశ్వరస్వామి జ్ఞాపికను, శ్రీకాళహస్తి కలంకారి కాన్వాస్ ను అందచేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో రెండు రోజుల పర్యటన ముగించుకుని ఆదివారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగుపయనమైన గౌరవ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాకి సాదర వీడ్కోలు లభించింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విజిలెన్స్ రిజిస్ట్రార్ శ్రీనివాస శివరాం, చిత్తూరు జిల్లా ఉమ్మడి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ జడ్జి ఈ. భీమారావు, తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి గురునాథ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జ్యుడీషియల్ ప్రోటోకాల్ సూపరింటెండెంట్ ధనుంజయ నాయుడు తదితరులు భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సాదర వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి కి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఎంతో ప్రసిద్ధి గాంచిన ఏర్పేడు మండలం మాధవమాల ఉడ్ కార్వింగ్ ఆర్టిజాన్ క్లస్టర్ నందు తయారు చేయబడిన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమ జ్ఞాపికను, అలాగే శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ నందు తయారు చేయబడిన కలంకారి క్యాన్వాస్ ను అందించారు. ఉత్తమ హ్యాండీ క్రాఫ్ట్ ఉడ్ కార్వింగ్ అవార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రపంచ పర్యాటక దినోత్సవం – 2024 సందర్భంగా తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మాధవమాల హ్యాండీ క్రాఫ్ట్ ఉడ్ కార్వింగ్ ఎంపిక కాబడి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు పొందడం జరిగిందని, అలాగే జిల్లాలోని శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ వాటి ప్రాశస్త్యాన్ని కలెక్టర్ వివరించారు.





## రూ.3.2 కోట్ల విలువజేసే బంగారు స్వాధీనం

**– నలుగురు నిందితుల అరెస్ట్**

**– చోరీకి ఉపయోగించిన ఇన్నోవా వాహనం సీజ్**

**– చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు**



**చిత్తూరు క్రైమ్ మేజర్ న్యూస్:** మూడు కోట్ల రెండు లక్షల రూపాయల విలువ గల బంగారు బిస్కెట్లను స్వాధీనం చేసుకుని, ఒక ఇనోవా వాహనాన్ని సీజ్ చేసి నలుగురు నిందితులను వి కోట పోలీసులు అరెస్ట్ చేశారని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు. ఆదివారం చిత్తూరు నగరం లోని పోలీసు అతిథివరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీసులు దోపిడీకి పాల్పడిన నిందితులను, బంగారాన్ని మీడియా ముందు ఉంచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు మీడియా సమావేశంలో మాట్లాడుతూ చేతన్ కుమార్ తన కారులో వి.కోట నుండి పేర్నాంబట్టుకు నాయకనేరి ఘాట్ నందు ప్రయాణిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు కారులలో వచ్చి అతనిని బెదిరించి అతని వద్ద గల 3.5 కిలోల బంగారు బిస్కెట్లను దొంగలించుకొని పోయారు. దీనిపై ఫిర్యాదుదారుడు దీపక్ కుమార్ ఏప్రిల్ మూడవ తేదీన వి.కోట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా వి.కోట ఇన్స్పెక్టర్ శ్రీ సోమశేఖర్ రెడ్డి కేసును నమోదు చేసారు.చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఆదేశాల మేరకు పలమనేరు డి.ఎస్పీ డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలు వి.కోట ఇన్స్పెక్టర్ సోమశేఖర్ రెడ్డి బృందం, గంగవరం రూరల్ ఇన్స్పెక్టర్ మురళి మోహన్, బైరెడ్డి పల్లి ఎస్.ఐ. పరశరాముడు బృందం, ఎస్.బి. ఇన్స్పెక్టర్ భాస్కర్ బృందం క్రైమ్ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వర రావు ఏర్పాటు చేసి కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలో గాలింపు చర్యలను చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సాంకేతికతను ఉపయోగించి రాబడిన కచ్చితమైన సమాచారం మేరకు శనివారం మధ్యాహ్న సమయంలో వి.కోట మండలం రాఘవపల్లి గ్రామ సమీపంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట వి.కోట – పలమనేరు జాతీయ రహదారిపై వాహన తనిఖీలు నిర్వహిస్తున్న వి.కోట అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది, ఇన్నోవా కారును ఆపి తనిఖీ చేయగా, ఆ కారులో ప్రయాణిస్తున్న కెజిఎఫ్ పట్టణానికి చెందిన జయపాల్, ముక్రమ్, బాబు షణ్ముగం వద్ద నుండి సుమారు 3.5 కిలోల బరువున్న ఐదు బంగారు బిస్కెట్లు స్వాధీనం చేసుకొని, నేరానికి ఉపయోగించిన ఇన్నోవా కారుతో పాటు నిందితులను అరెస్ట్ చేశారు.ఇన్వెస్టిగేషన్ లో భాగంగా ప్రధాన ముద్దాయి జయపాల్ ను విచారించగా, ఫిర్యాదు దారుడు దీపక్ కుమార్ ఒక నగల వ్యాపారి అని, ఒకరోజు చెన్నై నుండి కే జి ఎఫ్ కు వెళుతుండగా, ఓ సేటు వద్ద బంగారు బిస్కెట్లు తీసుకొని వస్తున్న సమయంలో దోపిడీకి పాల్పడినట్లు వెల్లడించాడు. ఆ సేటు దగ్గర డ్రైవర్‌గా పనిచేస్తున్న ముక్రమ అనే వ్యక్తి ఈ సమాచారాన్ని జమీల్ కు తెలిపాడు. జమిల్ కు జయపాల్ పరిచయం ఉండటంతో, ఇద్దరూ కలిసి జయపాల్‌ను కలిసి విషయం వివరించారు. దీంతో జయపాల్, తమిళనాడు రాష్ట్రం పేర్నంబట్టు కు చెందిన మరో 12 మందితో కలిసి దీపక్ కుమార్ వెళ్తున్న మార్గాన్ని గుర్తించి, ముందుగానే ప్లాన్ చేసుకుని దారి దోపిడీకి పాల్పడ్డామని నిందితుడు తన విచారణలో పేర్కొన్నాడు. ఈ ఘటనలో వారు బంగారు బిస్కెట్లను అపహరించినట్లు తెలిపారు.కేసు విచారణలో భాగంగా నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ దోపిడీ కేసులో పాల్గొన్న సహకరించిన మిగిలిన 9 మంది నిందితులను కూడా త్వరలోనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## నేడు జిల్లా కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ కార్యక్రమం

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు క్రైమ్ మేజర్‌న్యూస్ :** నేడు చిత్తూరు జిల్లా కలెక్టరేట్ నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను ఉదయం. 9.30 గంటల నుండి మధ్యాహ్నం.1 గంటవరకు ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించబడునని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉదయం 9 గంటల కల్లా జిల్లా అధికారులు తప్పకుండా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ రఫీ కుమార్తె వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణ సమీపంలోని కెఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఆదివారం ముస్లిం మైనారిటీ నాయకులకు షేక్ రఫీ కుమార్తె వివాహ మహోత్సవ అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య , వైసీపీ పట్టణ అధ్యక్షుడు కలికి మాధవరెడ్డి, వైసిపి ముస్లిం మైనారిటీ సూళ్లూరుపేట నియోజక వర్గ కన్వీనర్ షేక్ షబ్బీర్,పట్టణ వైసీపీ అధ్యక్షుడు షేక్ రాహమతుల్లా, నాయుడుపేట ప్రైవేట్ పాఠశాలల యూనియన్ నాయకులు పద్మ నాభ రెడ్డి, వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## పేటమిటలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

**– కాణిపాక ఆలయం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే, కాణిపాకం ఈఓ పెంచల కిషోర్**

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** శ్రీరామనవమి సందర్భంగా చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం పేటమిట్ట గ్రామం నందు గల శ్రీ కోదండరామ స్వామి వారి దేవస్థానం నందు శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ఈరోజు ఉదయం నుంచి స్వామివారికి అభిషేకం, పూజా కార్యక్రమాలు మరియు సీతారాముల కళ్యాణం శ్రీమతి గల్లా అరుణ కుమారి గల్లా రామచంద్ర నాయుడు చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. అనంతరం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం తరుపున పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మరియు కాణిపాకం ఈవో పెంచల కిషోర్ శ్రీ కోదండ రామస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో తిరుపతి జిల్లా మరియు చిత్తూరు జిల్లా నుంచి భక్తులు సోమవారం దర్శించుకుని సీతారాముల కళ్యాణం లో పాల్గొన్నారు. మరియు దాదాపు 5000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.స్వామి వారి సేవలో పూతలపట్టు మండల తెలుగుదేశం అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండలం తెలుగుదేశం అధ్యక్షులు గిరి, గ్రామ సర్పంచ్ గల్లా రాధాకృష్ణ, ట్రస్ట్ సెక్రటరీ గల్లా రాజశేఖర్, ట్రెజరర్ గల్లా రామానాయుడు, సభ్యులు భానుమూర్తి నాయుడు ,ఇతర ట్రస్ట్ సభ్యులు, పేటమిట్ట మరియు సమీప గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



## హనుమంత వాహనంపై ఊరేగిన కోదండరాం స్వామి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణీ సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఆవరణంలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా మూడవరోజు ఉదయం స్వామివారు హనుమంత వాహనంపై ఊరేగు తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయంలో సుప్రభాత సేవతో మేల్కొల్పి శుద్ధి తోమాల సేవ కొలువు పంచాంగ శ్రవణం, అర్చన మొదటి గంట కార్యక్రమాలు నిర్వహించి, ఉత్సవ మూర్తులకు పాలు పెరుగు తేనె హరిద్రవంతో కూడిన తిరుమంజనం నిర్వహించారు. రెండవ గంట, సర్వద ర్శనం, ఉచ్ఛవర్ల సమర్పణ శ్రీరామనవమి వైభవంగా వేద పండితులు నిర్వహించారు, సాయం త్రం ఉత్సవమూర్తులకు వేద పండితులు మంత్రోచ్ఛారణ నడుమ ఊంజల సేవ నిర్వహించారు. వైభవంగా సీతారాముల కళ్యాణం రాత్రి ఆలయంలో బ్రహ్మోత్సవాల భాగంగా స్వామివారికి వైభవంగా వేద పండితులు మంత్రోచ్ఛారణ అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించారు, ఈ కళ్యాణోత్సవంలో 100 దంపతులందరికీ పాల్గొని తీర్థ ప్రసాదాలు అందజేశారు, అనంతరం స్వామివారు సర్వభూపాల వాహనంపై రామచంద్రమూర్తి, సర్వాంగ సుందరంగా అలంకరించి వేద పండితులు మంత్రోచ్ఛారణ నడుమ స్వామి వారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఊరేగింపు అనంతరం స్వామివారికి ఏకాంత సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్, ప్రధానార్చకులు గోపాలచార్యులు, శబరి నాథ్ భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వేసవికాలం ఎండల దృష్ట్యా ఈ ఏప్రిల్ 7 వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, 9.30 నుండి 10.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏప్రిల్ 7 వ తేది సోమవారం ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం, 9.30 నుండి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## దేశాభివృద్ధే ప్రధాన మంత్రి మోదీ లక్ష్యం



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో పట్టణాధ్యక్షులు అత్తిరాల కిరణ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 45 వ అవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆర్‌టిసి. బస్టాండ్ నుండి పార్టీ కార్యాలయం వరకు జై శ్రీరామ్, భారత్ మాతాకి జై అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా బి.జె.పి రాష్ట్ర నాయకులు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడి దేశం అభివృద్దే లక్ష్యంగా ఎక్కడ అవినీతికి తావు లేకుండ పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా ఆంధ్ర ప్రదేశ్రాష్ట్ర అభివృద్ధి కోసం పొలవరం ప్రాజెక్ట్ నిర్మా ణానికి 16 వేల కోట్లు, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కి 11 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో టి. ఆది నారాయణరెడ్డి, చెన్నకేశవులు, శేషగిరి రావు, కోటయ్య, వాసు, మనహర్, వాసు కుమార్, విజయమ్మ, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆలమడుగు పంచాయతీలో బిజెపి నాయకులు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఆల్లమడుగు పంచాయతీ నాగార్జున కాలనీ బూత్ నెంబర్ 83 లో బూత్ అధ్యక్షుడు రుక్మాంధ్ర రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. బిజెపి పార్టీ జెండాను ఎగురవేశారు. స్వీట్లు పంచిపెట్టారు. బిజెపి నాయకత్వం మరింత బలపడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్, మండల మాజీ అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, నాయకులు మునుస్వామి, బూత్ కమిటీ సభ్యులు సాయి, గోవింద్, పున్నిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల పెనుమూరు నందు సోమవారం నుండి మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభమవుతాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల పెనుమూరు ప్రిన్సిపాల్ కె బాలసుబ్రమణ్యం రాజు ఓ ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాసైన విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల పెరుమూరు నందు చేరవలసిందిగా కోరుచున్నారు. అలాగే కళాశాలలో ఎంపీసీ, బైపిసి ,సిఇసి ,హెచ్ఇసి ,లతోపాటు ఈ సంవత్సరం నుంచి ఎం బైపీసీ ,కోర్సులు కూడా ప్రారంభిస్తున్నామని తెలియజేశారు . ఈ కోర్సులన్నీ ఇంగ్లీష్, తెలుగు మీడియంలో బోధించబడతాయని తెలియజేశారు. పెనుమూరు మండల విద్యార్థినీ విద్యార్థులు తల్లితండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు అలాగే కళాశాలలో చేరిన విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్స్ బుక్స్ లు మధ్యాహ్నం భోజన పథకం, తల్లికి వందనం లాంటి ప్రభుత్వ పథకాలన్నీ అందిస్తామని తెలియజేశారు.

## రౌడీషీటర్లు మంచిగా మారండి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు మంచిగా మారాలని ట్రైనింగ్ ఐపీఎస్ అధికారి బొడ్డు హేమంత్ అన్నారు. ఆదివారం రామచంద్రపురం పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు సస్పెక్ట్ లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకమీదట నుంచి ఎటువంటి క్రిమినల్ కేసులోనూ పాల్గొనకుండా ఉండాలని అన్నారు. ఒకవేళ అలా పాల్గొని ఎడల చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శ ప్రాయుడు పులివర్తి వినిల్



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** యువతకు ఆదర్శ ప్రాయుడు టిడిపి యువ నేత పులివర్తి వినిల్ బాబు అని రామచంద్రాపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి అన్నారు. ఆదివారం మిట్టూరు కమ్యూనిటీ భవనంలో పుట్టినరోజును టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి ప్రజలకు కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సేవలో తండ్రికి మించిన తనయుడు అని కొనియాడారు. రామచంద్రపురం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, కోర హరి ప్రసాద్ నాయుడు, సురేంద్ర నాయుడు, ముని రామిరెడ్డి, దినేష్, ధనంజయలు రెడ్డి, మహేష్ నాయుడు, కోటేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# అద్వతీయం శ్రీసీతారాములు కల్యాణోత్సవం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని చావిడి వీధిలో ప్రసిద్ధిగాంచిన శ్రీకోదండరామచంద్రస్వామిఆలయంలో శ్రీసీతారాముల వారి కల్యాణోత్సవ ఘట్టం అపురూపంగా, అద్వితీయంగా జరిగింది. ఆలయంలో ఏప్రిల్ 2 నుంచి ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు 12 వరకు కొనసాగుతుంది. ఇందులో బాగానే ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకుని ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ నేపథ్యంలో ఆలయ ప్రత్యేక అర్చకులు రామ్మూర్తి, ఇందూరి రవికుమార్ మల్లికార్జున్, శేఖర్, చెంచయ్య బృందం శ్రీసీతారాముల కల్యాణోత్సవ ప్రక్రియను జరిపించారు. అంతకు మునుపు శ్రీసీతారాముల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత వివిధ పుష్పాలతో అలంకరించి ఆభరణాలను తొడిగారు. శ్రీకోదండ రామచంద్రస్వామి ఆలయ ధర్మకర్త మునిశేఖర్ ఆధ్వర్యంలో కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**పెనుమూరులో....**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** చిత్తూర్ పెనుమూరు జాతీయ రహదారిలో మఠంపల్లిగ్రామ సమీపంలో వున్న వాగ్దేవి సవితా సేవాశ్రమంలో ఆదివారం జై శ్రీరామ్ నినాదాలతో సీతారాముల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పరిసర గ్రామాల భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ప్రసాద నైవేద్యాలు స్వీకరించి విందారగించారు. ఆశ్రమ అధినేత స్వామిని పూజా నంద నేతృత్వంలో జరిగిన కళ్యాణోత్సవంలో ఆశ్రమ ప్రధానకార్యదర్శి హరగోపాల్ అర్చకులుగా వ్యవహరించారు. అలాగే చంద్రశేఖర్ శ్రీదేవి దంపతులు రామయ్య తల్లిదండ్రులుగాను, విశ్వనాథరెడ్డి అమర దంపతులు సీతమ్మ తల్లిదండ్రులుగా వ్యవహరించిన కళ్యాణోత్సవంలో ఆశ్రమ యూత్ దేవారెడ్డి, రామకృష్ణ నాయుడు, పోన్నుస్వామినాయుడు మస్తాన్, మణినాయుడు, లక్ష్మీపతి, తులసిపిళ్ళై, గణేష్, మహిళాగ్రూప్ గాయత్రీ, ధనలక్ష్మి, విజయ, అనంతమ్మ, చిట్టెమ్మ తదితరులు సేవాకర్తలుగా భక్తులకు అన్ని రకాల సేవలందించారు.

**ఐఆర్ఎంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు**

**కుప్పం, మేజర్‌న్యూస్:** తండ్రి మాటను జవదాటని కొడుకు... తల్లి కోసం రాజ్యాన్నే వదులుకున్న త్యాగశీలి... ధర్మం కోసం పోరాడిన యోధుడు...ప్రజల సంక్షేమానికి విలువ ఇచ్చిన పాలకుడు... ఇలా ఒక్కటేమిటి ఆయనలో ఉన్నవన్నీ మంచి గుణాలే. అందువల్లే అయోధ్య రామయ్యే ఈ అఖండ భారతదేశంలో అందరికీ ఆదర్శం అని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ బి.ఎం దయానిధి అన్నారు. ఆదివారం స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో శ్రీరాముని వేషంలో చిన్నారులు అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీరాముడు చేసిన ప్రతి పని ఆదర్శవంతమని..అందుకే ఆయన పుట్టినరోజు దేశమంతా సంబరాలు చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఐడిపిఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అరుల్ రాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కార్వేటినగరంలో...**

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్వేటి నగరంలో సాయిబాబా ఆలయం, బౌండ్ విధిలో వెలసిన హనుమాన్ సీతా లక్ష్మణ సమేత కోదండ రామస్వామి ఆలయం, తూర్పు వీధిలో వెలసిన భజన మందిరంలో, పోలీస్ స్టేషన్ వద్ద వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో, సంపత్ వీధిలో ఉన్న భజన మందిరంలో, శివాలయం వీధిలో వెలసిన భజన మందిరం, శ్రీరామనవమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించి శ్రీరామచంద్ర మూర్తి చిత్రపటాలను పురవీధుల్లో ఊరేగించారు, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**బోయకొండపై శ్రీరామనవమి ఉత్సవాలు**

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండపై ఆదివారం శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు కొండదినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు వేద పండితులు ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారిని పలు రకాల పుష్పాలతో అలంకరించారు చలువ పందులు ఏర్పాటు చేసి పానకం వడ్డీ తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

**గ్రామల్లో శ్రీరామనవమి ఉత్సవాలు :** శ్రీరామనవమి ఉత్సవాలను చౌడేపల్లి మండల వ్యాప్తంగా కన్నుల పండుగగా నిర్వహించారు నవమిని పురస్కరించుకొని ప్రతి గ్రామంలోనూ సీతారామ ఆంజనేయ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు చదువు పందిళ్లు ఏర్పాటు చేసి చల్లటి పానీయాలను భక్తులకు అందించారు అంతేకాకుండా పలుచోట్ల రామకోటి వంటి కార్యక్రమాలు జరిగాయి బోయకొండ రాజనాల బండ చౌడేపల్లి మణుగూరు పందిళ్ళపల్లి దేవర గుడిపల్లి మోట్లపల్లి బిల్లేరు తదితర గ్రామాలలో సీతా లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరాములకు విశేష పూజలు నిర్వహించారు.

**రామచంద్రపురంలో**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలో భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కొత్త కండ్రిగ సమీపంలోని ప్రాణ యోగ ఆశ్రమంలో గురూజీ కైలాస స్వామి సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆశ్రమానికి వచ్చిన భక్తులకు సహస్ర రామ జపం చేశారు. ఈ నేపథ్యంలో నే రాయల చెరువు సమీపంలోని శ్రీ శక్తి పీఠంలో శ్రీ శక్తి పీఠం వ్యవస్థాపకులు సిద్దేశ్వర నంద మహాభారతి స్వాముల ఆధ్వర్యంలో శ్రీ రమ్యానంద భారతి మహా స్వాములు వారి ఆధ్వర్యంలో సీతారాములకు వివిధ రకాల సుగంధ భరిత పరిమళ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించారు. అనంతరం సీతారాముల కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు పీఠానికి వచ్చిన భక్తులకు మాతాజీ చేతులు మీదుగా తీర్థప్రసాదాలను అందజేశారు.

## శ్రీరామనవమి ఉత్సవాల్లో టిడిపి మండల అధ్యక్షుడు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మాగాండ్లపల్లి పంచాయతీ మాగండ్లపల్లిగ్రామంలో ఆదివారం శ్రీరాములవారి గుడిలో శ్రీరామనవమి మహోత్సవంలో టిడిపి మండల అధ్యక్షుడు మాధ వరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ రమణ, సుబ్రహ్మణ్యం, హరి, వెంకటేశు శేఖర పాల్గొన్నారు.

**సాయిబాబా మందిరంలో**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని శ్రీరామ నవమి ఈ సందర్భంగా అగ్రహారపేట వద్ద వెలసి ఉన్న శ్రీ సాయిబాబా మందిరం నందు ఘనంగా శ్రీరామనవమి ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉభయ దాత సాయిబాబా కమిటీ సభ్యుడు తంబిరెడ్డి బాబురెడ్డి ఆధ్వర్యంలో సాయిబాబా మందిరం నుంచి పల్లకిలో శ్రీరాముని ఊరేగింపుగా బాబు రెడ్డి ఇంటికి చేరుకొని అక్కడి నుంచి గుర్రము మీద గంధాన్ని మేళ తాళాలు. .భజన బృందంతో ఊరేగింపుగా సాయిబాబా మందిరంకి తీసుకురావడం జరిగింది. అనంతరం బాబా వారికి గంధం సమర్పించి ఆ గంధాన్ని భక్తులు పంచడం జరిగింది. భక్తులు భక్తిశ్రద్ధలతో శ్రీరాముని,బాబాని పూజించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నెంబర్లు. ప్రభాకర్ నాయుడు, శ్రీధర్ నాయుడు, రామచంద్ర రెడ్డి, చంద్రశేఖర్, షాహిద్ రఫీ,ప్రదీప్ నాయుడు, మనోహర్ రెడ్డి,నారాయణ, జయరాం నాయుడు,జై చంద్రారెడ్డి, సిద్ధార్థ, భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరం లోని పలు ఆలయాల్లో ఆదివారం ఉదయం జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సోదరుడు గురజాల జీవన్ పాల్గొన్నారు. పొన్నియమ్మ గుడి వీధిలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజల నిర్వహించి వాహన సేవలో పాల్గొన్నారు. అనంతరం కోదండరామస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు, ఉత్సవాల కమిటీ సభ్యులు స్వాగతం పలికి, స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు. శ్రీరామనవమి పరిష్కరించుకొని చిత్తూరు నగరం, చిత్తూరు రూరల్, గుడిపాల మండలాల పరిధిలోని శ్రీరామ ఆలయాలు, భజన మందిరాల్లో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.






## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి వెస్ట్ మండలం, 29వ డివిజన్ లోని కొండేటి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం బిజెపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యాలయం వద్ద భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను బిజెపి సీనియర్ నాయకులు పొనగంటి భాస్కర్ ఆవిష్కరించారు. అలాగే అందరికీ స్వీట్లు పంచిశుభాకాంక్షలు తెలియ జేశారు. రాబోయే రోజుల్లో బిజెపిని మరింత బలోపేతం చేయాలని కోరారు. టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, పొనగంటి భాస్కర్, వర ప్రసాద్, కొండేటి ప్రేమ్ కుమార్, సుబ్బు యాదవ్,నాగోతి హరి నాయుడు, జీవన్ రాయల్, ఓం రాయల్, గువ్వల అశోక్, రమేష్, హరి, గంగాధర్, చంద్ర, వీరేష్, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చల్లా బాబుకు మాధవరెడ్డికి ధన్యవాదాలు



పుంగనూరు, మేజర్ న్యూస్: మాగాండ్లపల్లి పంచాయతీ బరినేపల్లి గ్రామంలో కొత్త బోర్ వేయించిన టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్ర రెడ్డి టిడిపి మండలాధ్యక్షులు మాధవరెడ్డికి ఆదివారం ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా రోజుల నుండి సరైన తాగునీటి సౌకర్యం లేకుండా చాలా ఇబ్బందులు పడ్డామని కూటమి ప్రభుత్వంలో నాయకులు చొరవ తీసుకొని మాకు తాగు నీటి సౌకర్యం కల్పించారని ఈ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కేంద్రం గాండ్ల మిట్ట కోదలి వద్ద భారతీయ జనతా పార్టీ పతాకాన్ని మండల పార్టీ అధ్యక్షులు కుమార్ రాజు జెండా అనే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ యొక్క ఎదుగుదల గురించి, పార్టీ ఎదుగుదలకు కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తను నాయకులను స్మరించుకోవడం జరిగింది. భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని, రాబోవు రోజులలో మరింత పటిష్టంగా ఉండే విధంగా కార్యకర్తలను తయారు చేయడమే కాకుండా, క్షేత్రస్థాయిలో సంస్థాగత నిర్మాణాన్ని ఒక ప్రణాళిక బద్ధంగా ఏర్పాటుకు సంసిద్ధులై ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు రామి శెట్టి రాజశేఖర్, ప్రభాకర్, మధు, శాంతన వర్మ, రోహిత్, చిరంజీవి రెడ్డి, గౌతమి, ప్రసాద్, కోదండ పాణి మొదలియార్, జయరాజు, గోపి, పార్థీవ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లకూరులో బిజెపి ఆవిర్భవ దినోత్సవం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని తల్వాయిపాడు గ్రామంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు మాట్లాడుతూ భారతీయ జన సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆలోచనలకు అనుగుణంగా అటల్ బిహారీ వాజ్పేయి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ ఆరో తారీఖున ఆవిర్భావం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గోగుతట్టు మురళి మద్దాలి వీరయ్య భరత్ కుమార్, రమణయ్య, నరసయ్య పాపయ్య ,వరలక్ష్మి బుజ్జమ్మ, కవిత ,లక్ష్మి ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 11న కలెక్టరేట్ ఎదుట బీసీ సంఘాల సమర భేరి



**తిరుపతి(ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు 52% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఈనెల 11వ తారీఖున రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు బీసీ సమన్వయ కమిటీ చైర్మన్ బివి కేశవులు ఉదయార్ తెలిపారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద బిసిస్ బీసీ సమన్వయ కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించినామని ఈ కార్యక్రమంలో బిసి నాయకులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో వడ్డెర సంఘం నేత రమణ శ్రీమంతుల రామయ్య, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ వీధిలో శ్రీరామనవమి వేడుకలు



**బంగారుపాలెం మేజర్‌న్యూస్ :** బంగారుపాళ్యంలోని బ్రాహ్మణ వీధిలోగల రామాలయం నందు ఆదివారం ఉదయం 9 గంటలకు సీతారాములవారికి స్థానిక వైస్ సర్పంచి కామరాజు ఆధ్వర్యంలో పూజా కార్య క్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీ చైర్మన్, రాష్ట్ర పాలవేకిరి సంఘ అధ్యక్షులు ఎం.బి.కుమార్ రాజా వారి సతీమణి పద్మావతి పాల్గొన్నారు. సీతారాముల వారికి బ్రాహ్మణ వేదిక చెందిన సివెస్ సి ప్రకాష్ వారి కుటుంబ సభ్యులు గొడుగును బహూకరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎంబి ఉమాదేవి కృష్ణమూర్తి, మాజీ సింగల్ విండో చైర్మన్ దత్తాత్రేయ రెడ్డి, స్థానికులు సుబ్బరామయ్య, రామయ్య, ప్రతాప్ సేన్, ధనంజయరాజు, రఘుపతి రాజు, మోహన్ రాజు, దాము రాజు, రాము, పోస్టల్ బాలాజీ, రాగిమానుపెంట గోవిందస్వామి, స్థానిక బ్రాహ్మణ వీధి మహిళలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో వాడ వాడలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా పార్టీ జెండా ఆవిష్కరణలతో పాటు ఇంటి పైన కూడా పార్టీ జెండాలు విరివిగా ఎగుర వేడంతో కాషాయమయమైన శ్రీకాళహస్తి నియోజకవర్గం. ఉదయం పట్టణంలో బెరివారి మండపం కూడలిలో జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు చేతుల మీదుగా పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. తదుపరి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. దానికి ముందు గాలి గోపురం సమీపం నందు కార్యకర్తలు ఏర్పాటు చేసిన "శ్రీరామ నవమి" సందర్భంగా సోము వీర్రాజు. కోలా ఆనంద్ ఆధ్వర్యంలో పానకం, ప్రసాదాలను పంపిణీ చేయడం జరిగింది. సోము వీర్రాజు. కోలా ఆనంద్ ని గజ పూలమాలను క్రేన్ సహాయంతో సన్మానించారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు, కోలా ఆనంద్ మాట్లాడుతూ భార తీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న ఆవిర్భావించి, వాజ్ పాయ్ తీయ అధ్యక్షులుగా ప్రకటించడం జరిగిందన్నారు. ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ఈ రోజు దేశ అభివృద్ధి కోసం, దేశ రక్షణ కోసం, సనాతన ధర్మం కోసం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నిబద్ధతో పనిచేస్తున్నారని సోము వీర్రాజు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు చంద్రప్ప, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, కండ్రిగ ఉమ, శైలజా, రామ్ ఉమా సింగ్, ప్రజ్ఞశ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, కుప్ప ప్రసాద్, సొట్ట సుకుమార్, అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, బగీర్తి వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్, ధర్మయ్య, గరికపాటి రమేష్, కునాటి నాగరాజు, కోనేటి అయ్యప్ప, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, యాతీంద్ర రెడ్డి, రాజా, నరేష్, కోల్ షణ్ముగం, మోదుగుల నాగరాజు, రాఘవలు నాయుడు, గద్దె శివా, భరత్ నాయుడు, సజ్జ హరీష్, రవి అచ్చారి, ఆముదాల మునిరాజ, రవి రాయల్, చొక్కాని రవిచంద్ర, రాజనాల, బిందు కుమార్, సిద్ధూ ప్రదీప్, తులసి, పవన్, కటికం చెందు, ధనుష్, సింగమాల గిరిధర్ సాయి, చైతన్య, సిద్ధూ, ప్రదీప్, తులసి, పవన్, అబ్దుల్లా, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు

**చిత్తూరుఅర్బన్ మేజర్ న్యూస్:** నగరం లోని పి.జి.ఆర్. పోలీసు క్వార్టర్ ల యందు గల శ్రీ సీతా రామ స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీరామ నవమి పండుగ ను పురస్కరించు కొని చిత్తూరు ఏ.ఆర్ పోలీసులు ఏర్పాటు చేసిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం భక్త జనుల సమక్షంలో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగానిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ సీతారాము లు వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారికి స్వామి వారి ఆలయంలో పురోహితులు వేద మంత్రాలతో విశేష పూజల నిర్వహించి ఆశీర్వదిం చారు. తదుపరి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని కలెక్టర్ జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీల చేతుల మీదుగా సుమారు 500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వారు మాట్లా డుతూ శ్రీరాముడు హిందువులకు ఆరాధ్య దైవం అని నేటి తరం యు వత సమాజం శాంతి సౌభాత్ర త్వాన్ని అలవరచుకోవాలని తెలిపా రు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ రాజశేఖర్ రాజు, డిఎస్పీ టి.సాయినాథ్, ఏఆర్. డిఎస్పీ మహబూబ్ బాషా, పాల్గొన్నారు.



## వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవాన్ని ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయం, శ్రీరాముల గుడి, వడ్డేవాండ్లపల్లిలోని శ్రీరాముల గుడి, గాజులపల్లి శ్రీరాముల గుడి, లోకావారిపల్లిలోని శ్రీరాముల గుడి ఆలయాల్లో సీతారాముల కల్యాణోత్సవాన్ని అర్చకులు వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వడ్డేవాండ్లపల్లి లోని శ్రీరాముల గుడి సతీష్ స్వామి వేద మంత్రాలతో సీతారాముల వివాహం జరిపించారు. శ్రీరాముడి తల్లి దండ్రులుగా వి.జయప్రకాష్, పద్మజ సీత తల్లిదండ్రులుగా సూర్యప్రకాష్, వాణి దంపతులు వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ముని కృష్ణారెడ్డి, కిషోర్, బాలాజీ, నరసింహులు, సుకుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మనిషి..జీవితంలో మంచి వైపుకు మార్పు చెందడం అవశ్యకరం



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క మనిషి జీవితంలో మంచి వైపుకు మార్పు చెందడం చాలా ఆవశ్యకరమని ప్రముఖ సినిమా నిర్మాత,బాలాజీ కాలేజీ ఆఫ్ నర్సింగ్ అధినేత డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ అభిప్రాయపడ్డారు.ఆదివారం శ్రీరామనమిని పురస్కరించుకుని జేసిఐ మరియు జేసీఐ అలుమిని క్లబ్ సంయుక్తంగా స్థానిక కోర్టు ఆవరణలో ఉన్న సబ్ జైలు పక్కన జేసిస్ నిర్మించిన రాముల వారి గుడి నందు ఖైదీలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్,గౌరవ అతిథులుగా జోష్ ప్రాపర్టీ ఎండి ప్రకాష్,జైలు సూపరింటెండెంట్ గురు శేఖర్ రెడ్డి,జెసిఐ తిరుపతి అధ్యక్షుడు జెసి శేష సాయి,జోన్ వైస్ చైర్మన్ జి.శంకర్,జెసి సోమయ్య,జెసి గుణశేఖర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జెసిఐ సభ్యులు,జేసీస్ సభ్యులు, జెసిఐ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామాంజనేయ స్వామి వేడుకలు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాపానాయుడు పేటలో వెలసి ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఉత్సవాలను గత 50 సంవత్సరాలుగా కీర్తిశేషులు హొసూర్ కుప్పుస్వామి,కాశమ్మ కుమారులు రంగా, నటరాజు దంపతులు నిర్వహిస్తు వస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపా కటాక్షములు పొందారు.



## పెద్దపల్లి గంగమాంబ జాతర ఆరంభం

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కొత్తపేటలో వెలసిన శ్రీ ప్రసన్న పెద్దపల్లి గంగమాంబ జాతరను ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి, ఆలయ నిర్వాహకులు, పూజారుల బృందం ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజారుల బృందం ఆలయ ధర్మకర్త శివకుమార్, కార్యదర్శి బి.వి వెంకటేశులు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి అభిషేకం నిర్వహించి, పుష్పాలతో, పట్టు వస్త్రాలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, మహా మంగళ హారతితో పాటు..భక్తాజులకు అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పించారు. అనంతరం ఆలయ సాంప్రదాయాన్ని అనుసరించి పతాక ఆవిష్కరణ గావించి, జాతరను ప్రారంభించారు. నేటి నుండి 15 రోజులపాటు జాతర జరుగుతుందని, నేటికీ 14వ రోజు అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం, 15వ రోజు అమ్మవారికి పొంగళ్ల సమర్పణతో జాతర ముగుస్తుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. మూడు రాష్ట్రాల కూడలిలో వెలసిన అమ్మవారిని దర్శించుకోవడానికి ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తాదులు పెద్ద సంఖ్యలో విచ్చేయడం ప్రతి సంవత్సరం చూస్తూనే ఉన్నామని, జాతర సమయంలో భక్తాదులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, భక్తులు సైతం ఆలయ నిర్వాహకులకు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు, పూజారుల బృందం కోరారు.

# ఎర్రచందనం స్మగ్లర్ అరెస్టు.. దుంగలు, కారు స్వాధీనం

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఆదివారం అన్నమయ్య జిల్లాలోని రాయచోటి-గడికోట మార్గంలో అక్రమంగా రవాణా చేస్తున్న నాలుగు ఎర్రచందనం దుంగలు, వాటిని రవాణా చేస్తున్న కారును స్వాధీనం చేసుకుని ఒక స్మగ్లర్‌ను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. ఆర్ఎస్ఎస్టీఎఫ్ చీఫ్ ఎల్.సుబ్బారాయుడ ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఆర్ఎస్ఐ సి.వినోద్ కుమార్ టీమ్ శనివారం అన్నమయ్య జిల్లా రాజంపేట డివిజన్ సానిపాయ రేంజిలోని వీరబల్లి ఫారెస్టు బీటు పరిధిలో స్థానిక ఎఫ్బీఓ జి. అనిల్ కుమార్ తో కలసి కూంబింగ్ చేపట్టారు.తరువాత రాయచోటి-గడికోట మార్గంలో వాహనాలను తనిఖీలు చేపట్టారు.ఈ సమయంలో ఒక కారు వేగంగా రావడంతో అప్రమత్తమైన టాస్క్ ఫోర్సు పోలీసులు కారును ఆపేందుకు ప్రయత్నించారు.కారు ఆగకుండా వెళ్లడంతో టాస్క్ ఫోర్సు పోలీసులు వెంబడించి వాహనాన్ని అటకాయించారు. దీంతో కారులో ఉన్న వ్యక్తి దిగి పారిపోయే ప్రయత్నం చేయగా, చుట్టుముట్టి పట్టుకున్నారు. కారులో చూడగా నాలుగు ఎర్రచందనం దుంగలు లభించాయి. కారులోని వ్యక్తిని అరెస్టు చేసి,కారుతో సహా ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషనుకు తరలించారు. డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.






## శ్రీవారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**తిరుమల, మేజర్‌న్యూస్:** మొదటిసారిగా తిరుమలకు విచ్చేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆదివారం ఉదయం తిరుమల వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు ఆలయ మహాద్వారం వద్ద టీటీడీ ఈఓ జె.శ్యామల రావు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకులు మేళతాళాల మధ్య వేద మంత్రాలు నడుమ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సంప్రదాయబద్ధంగా ఇష్టికఫాల్ స్వాగతం పలికారు.స్వామివారి దర్శనం తరువాత భారత ప్రధాన న్యాయమూర్తిని అర్చకులు శేష వస్త్రం కప్పిన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. టీటీడీ ఈవో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

## వైభవంగా ధ్వజారోహణం

(మొదటిపేజీ తరువాయి)

ధ్వజారోహణం ఘట్టాన్ని నిర్వహించారు. ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్చారణలు, భక్తుల రామనామస్మరణ మధ్య ధ్వజపటాన్ని ధ్వజ స్తంభంపైకి అధిష్టింపచేశారు. ఈ కార్యక్రమాన్ని కంకణభట్టార్ శ్రీనివాసభట్టార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీకోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ధ్వజారోహణము కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి కోదండరామస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు ఆలయానికి చేరుకోగానే ఆలయడిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఆలయఅర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధారెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు తీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, రమేష్ రెడ్డి, ప్రవీణ్‌రాయల్, ధనం జయ రెడ్డి, వినోద్ రెడ్డి, సునీల్, మొక్కల చంద్రశేఖర్‌రెడ్డి, మన్సూర్, డిష్ గోపి, శంకర్, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమంత వాహన సేవ

**తిరుమల మేజర్ న్యూస్:** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సాయంత్రం 6.30నుండి 8గంటల వరకు హనుమంత వాహన సేవ జరిగింది. ఆ తరువాత రాత్రి 9 నుండి 10 గంటల నడుమ బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.






## ప్రాణానికి రక్ష.. హెల్మెట్

(మొదటిపేజీ తరువాయి)

మైనర్లు వాహనం నడిపితే పదివేల రూపాయలు, ఇలా కొత్త నిబంధనలను ప్రవేశపెట్టారు. వాహన చట్టాలపై విద్యార్థులకు పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న ఫలితం లేక పోతుంది. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసే యువతకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్న మార్పు రావడం లేదు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా పోలీసులు హెల్మెట్ ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ వాహన చోదకులకు అవగాహన సదస్సులు, ఫ్లెక్సీలు, ద్వారా చైతన్య వంతులను చేస్తున్నారు. అలాగే కారు నడుపుతున్న డ్రైవర్లు కూడా నిర్లక్ష్యంగా అతివేగంగా వాహనం నడపడం వలన అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా కారులో ఉన్న అందరూ సీట్‌బెల్ట్ పెట్టుకోవాలి. దానివల్ల రక్షణ కవచంగా ఉంటుంది. జాతీయ రహదారిపై ప్రయాణించేటప్పుడు అతి స్పీడు కాకుండా నిబంధనలు మేరకు డ్రైవింగ్ చేయాలి. అలాగే వాహనము నడుపుతున్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రింక్ చేయకూడదు. పోలీసుల సూచనలు సలహాలు తప్పక పాటించాలి. అతివేగం ప్రమాదకరమని గుర్తించాలి. వాహన చోదకులు నిర్లక్ష్యం వీడితే రోడ్డు ప్రమాదాలు మరి జరగవు వాహన చోదకులారా తస్మాత్ జాగ్రత్త సుమా.




గడిచిన 2024వ సంవత్సరం రోడ్డు ప్రమాదంలో సుమారు 280 మందికి పైగా మృతి చెందారని ఆయన తెలిపారు దీనికి కారణం ద్విచక్ర వాహన దారుల్లో సరియైన అవగాహన లేకపోవడం రహదారి భద్రతలు పాటించక పోవడం ప్రయాణంలో మెలకువలు తెలుసుకోలేక పోవడం ద్విచక్ర వాహనాల సిసి ఎక్కువ ఉండటంతో స్పీడ్ ఎక్కువగా పోవడంతో కంట్రోల్ చేయలేక ప్రమాదాలకు గురవుతారు దానికి తోడు పిల్లలు కోరినట్లు తల్లి దండ్రులు వాళ్లకి హై స్పీడ్ ద్విచక్ర వాహనాలు కొనడంతో వాళ్లు కంట్రోల్ చేయలేక ప్రమాదాలు గురవుతున్నారు బండి తీస్తున్నారు గాని దాంతో తలకి రక్షణగా హెల్మెట్ ధరించమని యువతకు తల్లిదండ్రులు చెప్పడం లేదు పిల్లలు చెప్పినట్టే తల్లిదండ్రులు వింటున్నారు కాబట్టి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి నియంత్రించాలంటే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత రహదారి యొక్క నియమ నిబంధనలు తప్పక పాటిస్తే ప్రమాదాలను కొంతమేరకు అరికట్టవచ్చని అని తెలుపుతున్నారు.



**జి.మురళీమోహన్, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి**

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## సిపిఎస్ ను రద్దు చేయాలి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చీర్ల కిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిరణ్ మాట్లాడారు. మే 1న కార్మిక లేని పురస్కరించుకొని రాష్ట్రంలోని సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు చైతన్య యాత్ర నిర్వహించినట్లు చెప్పారు. సుమారు వేయి కిలోమీటర్లు మేరకు మూడు విడుతలుగా అన్ని జిల్లా కలెక్టరేట్లలో జిల్లా కలెక్టర్లను కలిసి వినతి పత్రం సమర్పించనున్నామని పేర్కొన్నారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ పోరాటం పాత పెన్షన్ కోసం మాత్రమే నని నిజాయితీగా ఉద్యమం చేసే అన్ని సంఘాల సహకారం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పవన్, గుంటూరు రేఖ, మురళి ఈశ్వర్ నాయక్ పాల్గొన్నారు.



## ఘనంగా తెదేపా సీనియర్ నేత గంగాప్రసాద్ జన్మదిన వేడుకలు



**సత్యవేడు, మేజర్ న్యూస్:** ప్రముఖ పారిశ్రామిక వేత్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కొండేపాటి గంగాప్రసాద్ జన్మదిన వేడుకలను సత్యవేడు, వరదయ్యపాళెం మండలాల్లో తెలుగు తమ్ముళ్ళు ఘనంగా నిర్వహించారు. వరదయ్యపాళెం లో కేక్ కట్ చేసి అన్నదానం చేపట్టారు. అలాగే సత్యవేడులో చలివేంద్రం ఏర్పాటు చేశారు, కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సత్యవేడు ,వరదయ్యపాళెం మండలాలల్లో ఏర్పాటు చేసిన గంగాప్రసాద్ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గోన్న సత్యవేడు చంద్రుడు నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ, తెదేపా సీనియర్ నేత ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సత్యవేడు నియోజకవర్గ పెద్ద దిక్కు, స్ఫూర్తి ప్రధాత గంగా ప్రసాద్, పేదల ఆశా జ్యోతిగా నిలిచారని చెప్పారు. అలాగే తెదేపా సత్యవేడు నియోజకవర్గ కో ఆర్డి నేటర్ శ్రీపతిబాబు మాట్లాడుతూ పేదల దైవం ,తెదేపా సినీయర్ నేత కొండేపాటి గంగాప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు ఏకష్టం వచ్చినా తానే కల్పించుకుని ఆకష్టాన్ని దూరం చేసే మనసున్న నాయకుడు గంగా ప్రసాద్ గా పేర్కోన్నారు. దేవదేవుని ఆశీస్సులు తో ఆయన సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్తకర్తలు, యువత పాల్గోన్నారు.

## ఘనంగా పిఆర్‌సి కళ్యాణ మండపం ప్రారంభం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలం పచ్చికాపలం-చవటకుంట మధ్యలో జిటి కండ్రిగ ఎదురుగా నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపంనకు వైభవంగా ప్రారంభోత్సవం చేశారు. వెదురు కుప్పం ఎంపీటీసీ, పుత్తూరు రాధికా పురంధర్ రెడ్డి ప్రారంభించారు. సువిశాలమైన, ప్రశాంతమైన వాతావరణంలో కళ్యాణ మండపాన్ని నిర్మించారు. సెంట్రల్ ఏసి1500 నెంబర్లు సీటింగ్ కెపాసిటీతో 13 లగ్జరీ గదులతో మండపాన్ని నిర్మించారు. ఆకర్షణీయమైన వధూవరుల వేదిక, అధునాతనమైన సౌకర్యాలతో భోజనశాల, వినాయకుని గుడి, ఎకరా ప్రదేశంలో పార్కింగ్ సదుపాయం, నిరంతరం నీటి వసతి, ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలంకరణ లతో పిఆర్సి సి కళ్యాణ మండపం నిర్మించడం జరిగింది. కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, గంగాధర్ నెల్లూరు వైసీపీ సీనియర్ నాయకులు ఆనగంటి హరికృష్ణ, సత్యవేడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నూక తోటి రాజేష్, చిత్తూరు మాజీ కౌన్సిలర్ రాజేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా దాడిలో గాయపడిన కార్యకర్తను పరామర్శించిన గువ్వల రమేష్ రెడ్డి



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని గడ్డంవారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఓబులేష్ పై అదే గ్రామానికి చెందిన వైసీపీ మూఖలు దౌర్జన్యానికి పాల్పడి ఓబులేసు పై కర్రలు రాడ్లతో దాడి చేసి గాయపరిచిన విషయం విధితమే గాయపడిన ఓబులేషును స్థానికులు పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు విషయం తెలుసుకున్న మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) హటాహుటిన పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని బాధిత కార్యకర్త అయిన ఓబులేసును ప్రరామర్షించి ఆరోగ్యంపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఓబులేసును ధైర్యంగా ఉండాలని పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. దాడికి పాల్పడిన వారిని కటినంగా శిక్షింపచేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలిపిన ఘనత భారతీయ జనతా పార్టీదే



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** జాతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ అధ్యక్షుడు డిల్లీ ప్రకాష్ (దిలీప్ రాయల్) ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతిజిల్లా బీజేపి మాజీ అద్యక్షుడు డా.చంద్రప్ప నేతృత్వంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, కూటమి నాయకులు జనసందోహం నడుమ ఎన్నడూ లేనివిధంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగ చేపట్టారు. వరదయ్యపాలెం మండల అధ్యక్షుడు దిలీప్ రాయల్ బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన బిజెపి పార్టీ జెండాను చంద్రప్ప ఆవిష్కరించారు. అనంతరం పేదలకు అన్నదానం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రప్ప మాట్లాడుతూ అద్వానీ, మాజీ ప్రధానిఅటల్ బిహారీ వాజ్ పాయ్, ప్రధాని నరేంద్ర మోధీ వంటి మహా నేతల నాయకత్వంలో దేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపిన ఘనత బీజేపికే దక్కిందని అన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ పేదల సంక్షేమం అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత బీజేపిదే అన్నారు. అనంతరం బిజెపి పార్టీ సిద్ధాంతం పట్ల ఆసక్తి కనపరిచి ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన మురళి గారిని మండల అధ్యక్షుడు దిలీప్ రాయల్, బిజెపి పార్టీ నాయకుల నడుమ సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సిద్దులయ్య, సుబ్బరతమ్మ ,భాస్కర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పురుషోత్తం, గుత్తి త్యాగరాజు, మురళీ వెంకటేష్(భారత్ గ్యాస్), సూర్యనారాయణ, నాగేశ్వరరావు, అన్వేష్ సుబ్రమణ్యం, ఏసు నారాయణ, ప్రసాద్, వాసురెడ్డి, మధు, మోహన్ శెట్టి, జయశంకర్, కుమార్, దొరబాబు, ముని బాబు,సల్ల రవి, ధనంజయ నాయుడు, గోపి అంకయ్య, మోహన్ శెట్టి, బాబు రెడ్డి, ఆనంద్, సూర్య,కూటమి టీడిపి ఆ నాయకులు నిర్మల్ చలపతి నాయుడు, జయచంద్ర నాయుడు శ్రీనప్ప నాయుడు సురేష్ రెడ్డి, హరి చౌదరి, నందకిషోర్ రెడ్డీ, మునిభూషణమ్మ , మంది రమణయ్య, కేతినేని మోహన్ నాయుడు, సురేష్ రెడ్డి రమేష్ రెడ్డి, ఆదిశేషు,శాఖమూరి కుమార్ నాయుడు,జనసేన నాయకుడు తులసీరామ్ పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి

**- ఎం టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మురళి**


**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మహేష్ కళ్యాణ్ సదన్ లో ఆదివారం నుండి మూడు రోజులు పాటు జరగనున్న
అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం- పోస్టుమేన్ ఎమ్.టి.ఎస్ రాష్ట్ర మహాసభలు ఉదయం 9 గంటలకు జాతీయ పతకాన్ని ఎగురవేసి ప్రారంభించుకోవడం జరిగింది. అనంతరం శ్రీకాళహస్తి పురవీధుల్లో బారీ ర్యాలీ నిర్వహించి ఈ దేశ ప్రజానీకానికి అతి చౌకగా సేవలు అందిస్తున్న తపాలా శాఖను ప్రైవేటీకరణ దిశగా తీసుకుపోవడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేయడం జరిగింది. తపాలా శాఖను ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవడానికి ఉద్యోగులుగా మేము చేస్తున్న పోరాటాలకు సహకరించాలని ప్రజలకు అభ్యర్థించడం జరిగింది. ర్యాలీ అనంతరం పోస్టల్ ఉద్యోగుల హక్కుల కోసం అశువులు బాసిన నాయకులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పోస్టుమేన్ ఎమ్.టి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మురళీ అతిథులను సాదరంగా వేదికపైకి ఆహ్వానించారు. తదుపరి రిసెప్షన్ కమిటీ ఛైర్మన్ కామ్రేడ్ ఖుర్షీద్ బేగం స్వాగతోపన్యాసంతో మహాసభలు ప్రారంభమైనాయి. ఈ మహాసభలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయవాడ పోస్టల్ రీజియన్ పోస్టు మాష్టర్ జెనరల్ శ్రీ. డి.ఎస్.వి. ఆర్.మూర్తి మహాసభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ మహాసభలకు కేంద్ర ,రాష్ట్ర సంఘాల నాయకులు హాజరై వారి ప్రసంగాలతో ఉద్యోగులను చైతన్య పరిచారు. ముఖ్యంగా నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ సంఘ సెక్రెటరీ జెనరల్ కామ్రేడ్.జనార్ధన్ ముజుందార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో అమలు చేస్తున్న విధానాలను పోస్టల్ ఉద్యోగులందరూ ఐక్యంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పోస్టుమేన్ మరియు ఎమ్.టి.ఎస్ జెనరల్ సెక్రెటరీ కామ్రేడ్.ఆర్.పి. సారంగ్ మాట్లాడుతూ పోస్టుమేన్ కేడర్ ను నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న ఇండిపెండెంట్ డెలివరీ సెంటర్స్ కామన్ డెలివరీ సెంటర్స్ ను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం జెనరల్ సెక్రెటరీ కామ్రేడ్ ఎస్.ఎస్. మహాదేవయ్య మాట్లాడుతూ జి.డి.ఎస్ ఉద్యోగులకు తక్షణమే సివిల్ సర్వెంట్స్ హెూదా కల్పించాలని, కమలేష్ చంద్రా కమిటీలో మిగిలి ఉన్న అన్ని సానుకూల సిఫార్సులను వెంటనే కేంద్ర ప్రభుత్వం అమలుచేయాలని డిమాండ్ చేశారు. జి.డి.ఎస్.మాజీ జెనరల్ సెక్రెటరీ కామ్రేడ్ పాండురంగారావు మాట్లాడుతూ పోస్టల్ శాఖను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పోస్టల్ యాక్ట్-2023 ను వెంటనే రద్దు చేయడానికి ఉద్యోగులంతా కేడర్ లతో సంబంధం లేకుండా పోరాడాలని అన్నారు. పోస్టల్ ఉద్యోగ సంఘాలు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ గణపతి, కామ్రేడ్ ఎమ్. శ్రీనివాసరావు, కామ్రేడ్ వై.మర్రిరెడ్డి. మాజీ రాష్ట్ర సంఘ నాయకులు కామ్రేడ్ సుధాకర్ తదితరులు మహాసభలను ఉద్దేశించి ప్రసంగించారు. తిరుపతి, శ్రీకాళహస్తి నలుమూలల నుండి దాదాపు వెయ్యి మంది ఉద్యోగులు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయడం జరిగింది.



## ఘనంగా గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్ న్యూస్:** బి ఎన్ కండ్రిగ మండలంలో ఘనంగా ప్రముఖ పారిశ్రామికవేత్త 4నియోజకవర్గాల సమన్వయకర్త శ్రీ కొండేటి గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు అట్ట హాసంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానుల మధ్య కోలాహలంగా కొండేటి గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు మండలం హెడ్ క్వార్టర్స్‌లో జివిఆర్ సంస్థల అధినేత శ్రీ కొండేటి గంగా ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు పరస్పరం ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. గంగా ప్రసాద్‌కి అందరూ కలిసి 'హ్యాపీ బర్త్డే గంగ ప్రసాద్' అంటూ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం 500 మందికి అన్నదాన కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ గ్రంధాలయ సంస్థ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు, ముని చంద్ర నాయుడు, కార్తీక్ నాయుడు, రవి నాయుడు, రామనాథం, మనోహర్, ధనయ్య యాదవ్, ఎక్స్ జడ్పిటిసి వీరరాఘవులు, సురేష్ యాదవ్, వెంకటరత్నం, పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు పాల్గొన్నారు.





## గో సంరక్షణ పథకానికి రూ. 80 వేలు విరాళం

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ సన్నిధిలో గల గో సంరక్షణ పథకానికి దాత రూ 80 వేల ను విరాళంగా అందించారు ఈ మేరకు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరంకు చెక్కును దాతలు తిరుపతికి చెందిన బాలాజీ దంపతులు అందించారు వారికి అమ్మవారి దర్శనం గావించి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

# ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయ కమిటీ అధ్యక్షులుగా రవి యాదవ్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయ కమిటీ అధ్యక్షులుగా రవి యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆలయ,కార్యదర్శిగా భజన గౌతమ్ వర్మ, ఉపాధ్యక్షులుగా కట్ల రవి రెడ్డి, అదనపు కార్యదర్శిగా రాయలచెరువు సాయి రాయల్, కోశాధికారిగా కనకారెడ్డి లక్ష్మిపతి, వీరి అందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా నూతన అధ్యక్షలు అయినా రవి యాదవ్ మాట్లాడుతూ ముందుగా కార్వేటినగరం ,పెద్దలకు,ప్రజలకు, యువతకి ధన్యవాదములు తెలుపుతూ ద్రౌపతమ్మ ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తాము అని, పెండింగ్‌లో ఉన్న పనులను సత్వరంగా పూర్తి చేస్తాము కమిటీ సభ్యులు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారందరూ కృతజ్ఞతలు తెలిపారు.

# మూవీరీ శెట్టి గోవింద్ కుప్పం రెడ్డమ్మ అవార్డు ప్రదానం



కార్వేటినగరం మేజర్‌న్యూస్: మండలంలోని సిడి కండ్రిగకు చెందిన ప్రముఖ రచయిత మూరిశెట్టి గోవింద్ రాసిన "నాడోడి బతుకులు" నవలకు గాను ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి నాడు చిత్తూరులో డా" రామలక్ష్మమ్మ తన తల్లి పేరుతో ప్రతిష్టాత్మకంగా ఇచ్చే కుప్పం రెడ్డమ్మ అవార్డు ఇవ్వడం జరిగింది. అవార్డు రావడంపై గ్రామస్తులు సన్మానించారు.

# రామ మందిరం కుంభాభిషేకంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీరామ నవమి శుభ సందర్భంగా శ్రీకాళహస్తి మండలం కోదండ రామాపురంలో ప్రతిష్టించిన శ్రీరామ మందిరం మహా కుంభాభిషేక మహోత్సవంలో మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీ సీతారాముల స్వామి వార్లను దర్శించుకున్న అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బత్రీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ రామిరెడ్డి,శివ శంకర్ రెడ్డి, చంగల్ రాయులు రెడ్డి,గుణ శేఖర్ రెడ్డి,మార్కొండ రెడ్డి,ముని కృష్ణ రెడ్డి, మాజీ సర్పంచ్ ముని రత్నం రెడ్డి,భక్తవత్సల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి నాదెండ్ల మనోహర్‌కి వరి పైరు మోసులతో జన్మదినం శుభాకాంక్షలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పి.ఏ.సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో రేణిగుంట విమానాశ్రయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం రైతులు, మహిళలు వినూత్నంగా వరి పైరు మోసులతో శుభాకాంక్షలు తెలిపి, కేక్ కటింగ్ నిర్వహించారు. తిరుమల దర్శనం అనంతరం తిరుగుపయనమైన మంత్రికి నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున విమానాశ్రయం వద్దకి చేరుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షుడు చిన్నతోటి నాగరాజు, పట్టణ అధ్యక్షులు భాగ్య లక్ష్మి, నాయకులు కావలి శివకుమార్, పేట చంద్రశేఖర్, దీనదయాళ్ ,జనసైనికులు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హజరత్ అమీర్‌షావలీ హుండీ ఆదాయం లెక్కింపు

**నాయుడుపేట , మేజర్ న్యూస్:**నాయుడుపేటలో మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించిన హజరత్ అమీర్‌షావలీ గంథమహోత్సవం ముగిసిన నేపథ్యంలో ఆదివారం దర్గా ఆవరణంలో ఇరువర్గాల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగిన గంథమహోత్సవంలో భక్తులు హుండీ ద్వారా రూ 1.40 లక్షలు వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, హాజీ నిజాముద్దీన్, దొర్నాదుల గోపాల్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సత్యవేడు, మేజర్ న్యూస్:** సత్యవేడు భాజపా మండల అధ్యక్షులు బాలాజీ అధ్యక్షతన జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సత్యవేడు మునికృష్ణయ్య మరియు మాజీ ఎంపీటీసీలు వెంకటేష్ రెడ్డి, బండారు మోహనబాబు, సీనియర్ నాయకులు నెల్లూరు వెంకటేశ్వర్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. పండుగ వాతావరణంలో భాజపా ఆవిర్భావ దినోత్సవంను జరుపుకుంటూ పార్టీ స్థాపించినప్పుడు రెండు ఎంపిలతో సాగిన మా పార్టీ ప్రయాణం ఇప్పుడు వరుసగా మూడుసార్లు కేంద్రంలో అధికారం చేజిక్కించు కోవడం వెనుక గల ప్రధాన కారణం దేశం పట్ల అంకిత భావంతో ప్రతి రోజు ప్రజా సేవకై తమ జీవితాలను సైతం అర్పించిన నాయకులే అని వారిని తలుచుకుంటూ పొగుడుతూ, మన ప్రధాని నరేంద్ర మోదీ లాంటి కర్మయోగుల సారధ్యంలో మనదేశం అఖండ భారత్ గాను, విశ్వ గురు భారత్ గాను, సంపూర్ణ ఆత్మనిర్భర్ భారత్ గాను భవిష్యత్ లో తప్పకుండా అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు భాజపా నాయకులు నరేంద్ర, శ్రీకాంత్, వినోద్,కోటి,రాజా, రవి,ఆసైముగం,సాయి కుమార్,వినోద్,గిరి, పార్థసారధి, గుర్రప్ప కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

**రొంపిచెర్లలో**

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రొంపిచెర్ల మండలంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రొంపిచెర్ల బస్టాండ్ సర్కిల్ లోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ జెండా ఎగురవేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పేదల అభివృద్ధికి కృషి చేస్తున్నదని అన్నారు. బీజేపీ ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు జరుగుతోందని అన్నారు. అందుకే ప్రజలు బీజేపీ వెంట ఉన్నారని అన్నారు. రొంపిచెర్ల పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరపడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గెరిగ నాగరాజ, ఉపాధ్యక్షులు బి. బుజ్జమ్మ, అశోక్, ప్రధాన కార్యదర్శి వి.వి. సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ముచ్చింతల వెంకటరమణ నాయుడు, శేషాద్రి నాయుడు, ఎస్.వెంకటరమణ, ఎం. గోపికృష్ణ, ఎం. రెడ్డెప్ప, వెంకట సుబ్బయ్య, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..





# శ్రీరామచంద్రస్వామి కుంభాభిషేకంలో వైయస్సార్ పార్టీ నాయకులు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామ నవమి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం కొత్తపేట గాండ్ల వీధి, గాండ్ల సంక్షేమ సంఘం నూతనంగా నిర్మించిన శ్రీ సీతా సమేత శ్రీరామచంద్ర స్వామి వారి దేవాలయం నూతన చిత్రపట ప్రతిష్ఠ మహా కుంభాభిషేకం మహోత్సవం కార్యక్రమంలో శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ సీతా సమేత శ్రీరామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాల్ శెట్టి విజయ్ శేఖర్, రాజేంద్ర, సురేష్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్,మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, లీలావతి, నియోజవర్గ యువత అధ్యక్షులు



శ్రీవారి సురేష్, షేక్ సిరాజ్ భాష, పులి రామచంద్రయ్య, పటాన్ ఫరీద్,పీఎం చంద్ర, వెంకటేశ్వర్లు, పెరుమాళ్, జూమ్లేష, నియోజవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల కృష్ణయ్య, రవితేజ, గిరీష్ కుమార్, తరుణ్, హరికృష్ణ, భరత్,మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు

**శాంతిపురం మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ప్రజలు శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రామాలయాలు,ఆంజనేయస్వామి దేవాలయాలలో సీతారామ లక్ష్మణుల,ఆంజనేయ స్వామి విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకాలు,నిర్వహించారు. రాళ్ళబూదుగూరు లోని అతి పురాతనమైన శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని దేవాలయ వంశపారంపర్య ధర్మకర్తల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. చౌడంపల్లిలో శ్రీ సీతా లక్ష్మణ హనుమత్సమేత శ్రీ కోదండ రామస్వామి దేవాలయం నందు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి చేతుల మీదుగా అతి వైభవంగా జరిపించారు .ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం పానకం వడపప్పు ప్రసాదాలు,అన్న ప్రసాదాలు భక్తులకు అందజేశారు. అనంతరం స్వామివారి ఉత్సవ ఊరేగింపు,బాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాళ్ళబూదుగూరు,చౌడంపల్లి గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల స్వామి వారి కళ్యాణోత్సవాన్ని భక్తులు తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ ధర్మకర్తలు,గ్రామస్తులు తీర్థ అన్నప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్ జన్మదిన వేడుకలు

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేటలోని పెద్దదర్గా వద్ద టీడీపీ అగ్రనాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్ జన్మదిన వేడుకలను మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, టీడీపీ యువనాయకులు నెలవల రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో మాజీ ఎంపీ, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నెలవల సుబ్రమణ్యం పాల్గొని భారీ కేక్‌ను కట్‌చేసి కొండేపాటి గంగాప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట, వెంకటగిరి, సత్యవేడు, గూడూరు నియోజకవర్గాలను ఒంటి చేత్తో నడిపిస్తూ పార్టీని, అభ్యర్థులను కొండేపాటి గంగాప్రసాద్ విజయపథంలో నడిపించారన్నారు. ఆయన ఎన్నో ధర్మాక కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారన్నారు. తెలుగుదేశంపార్టీకి పెద్దదిక్కుగా నిర్వహిస్తున్న ఆయనపై కొంతమంది ఆయనపై పుకార్లను సృష్టిస్తున్నారన్నారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గంగా ప్రసాద్‌కి ఘనంగా జన్మదిన వేడుకలు



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని ఇరిగేషన్ అతిథి గృహం ఆవరణంలో ప్రముఖ పారిశ్రామికవేత, టిడిపి సీనియర్ నాయకులు కొండేటి గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలను వాకాడు టిడిపి మండల కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి సీనియర్ నాయకులు నంద గోపాల్ రెడ్డి చేతులు మీదుగా మండల కన్వీనర్ మధురెడ్డికి, విజయ శేఖర్ రెడ్డి కి తినిపించారు, ఇరువురు నాయకులు నందగోపాల్ రెడ్డికి కేకును తినిపించారు. పలువురు నాయకులు ఒకరను ఒకరికి కేకును అందజేసుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ ప్రముఖ పారిశ్రామికవేత, టిడిపి సీనియర్ నాయకులు గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం, ఏ విధంగా ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు చేసుకోవాలని కోరుతున్నాము. భగవంతుడు ఆయనకి అష్టైశ్వర్యాలు ఉండేలా దీవించాలని భగవంతుని కోరుకుంటున్నాను అన్నారు. ఈ జన్మదిన వేడుకలో విజయ్ శేఖర్ రెడ్డి, నందగోపాల్ రెడ్డి, కృష్ణమూర్తి, నెల్లూరు సుధాకర్ రెడ్డి, తిరుమూరు శ్రీనివాసరెడ్డి, అన్నమేటి చంద్రయ్య, గంగాధర్ రెడ్డి, ఏంబేటి పోలయ్య, దారా సుబ్బారావు, కుంబాల రమణయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు

**కోట, మేజర్‌న్యూస్:** ప్రముఖ పారిశ్రామికవేత్త, టిడిపి నాయకులు కొండేపాటి గంగా ప్రసాద్ 59వ పుట్టినరోజు వేడుకలను కోట గ్రామంలోని షాది మంజిల్లో టిడిపి నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి గంగా ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి,కోకుల్ల మధు యాదవ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటూ, తెలుగుదేశం పార్టీకి బలమైన పునాది వేసిన సమర్థ నాయకుడు కొండేపాటి గంగా ప్రసాద్ అన్నారు. పార్టీ ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ సూళ్లూరుపేట వెంకటగిరి నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారన్నారు. గంగా ప్రసాద్ సూళ్లూరుపేట లో ఉన్నా కోట తెలుగుదేశం పార్టీ నాయకులతో అవినాభావ సంబంధం ఉందన్నారు. పార్టీలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుండి ఆదుకోవడం ఆయన సహజ లక్షణమన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త అయినప్పటికీ ఆయన కార్యకర్తలకు నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. కార్యకర్తలకు నాయకులకు ఆపదలో ఆపన్న హస్తం అందించడం ఆయన స్వభావం అన్నారు. ఆయన భవిష్యత్తులో వ్యాపార రంగం లో రాజకీయ రంగంలో ఉన్నత పదవులు అలంకరించాలని భగవంతున్ని కోరుకొంటున్నామ్మన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు చిల్లకూరు దశరథరామి రెడ్డి, కృష్ణయ్య, సీనియర్ టిడిపి నాయకులు తీగల సురేష్ బాబు, కోట బిట్టు -1 ఎంపీటీసీ సభ్యులు దారా సురేష్, బిట్ 3 ఎంపీటీసీ షంషుద్దీన్, కోట మాజీ ఎంపీపీ కందల బాలకృష్ణ యాదవ్, నాయిబ్ రసూల్, మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కొండేపాటి గంగాప్రసాద్ జన్మదిన వేడుకలు

### అంగన్వాడి చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీకి పెద్దదిక్కు,ఈ ప్రాంత ప్రజలందరి ధైర్యంగా ప్రసిద్ధికెక్కిన ప్రముఖ పారిశ్రామికవేత్త, ప్రజానాయకుడు కొండేపాటి గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలను ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. చిట్టమూరు మండలంలోని ఎల్లసిరిలో బీసీ సెల్ మండల అధ్యక్షులు కాపులూరు చెంచురామయ్య ఆచారి ఆధ్వర్యంలో జన్మదిన సంబరాలు అంబరాన్నంటాయి. శ్రీరామనవమి పండుగ రోజున కొండేపాటి గంగా ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన,కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని స్థానిక షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు,అర్చనలు,అభిషేకాలు కాపులూరు చెంచు రామయ్య వేద పండితుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యల్లశిరి కూడలి ప్రాంతంలో చలువపందిళ్లు ఏర్పాటుచేసి బాణాసంచా, డీజే,తప్పెట్లు, తాళాల మధ్య భారీ కేకును అంగన్వాడి చిన్నారులతో కట్ చేసి పంచిపెట్టారు.పరిసర ప్రాంతాల్లో భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.చిన్నపిల్లల చిరునవ్వులు,యువత కేరింతల నడుమ, పెద్దఎత్తున విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, స్థానికులతో గంగా ప్రసాద్ జన్మదిన జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మునుపెన్నడూ జరగని రీతిలో చేపట్టారు. కొండేపాటి గంగా ప్రసాద్‌పై కొండంత అభిమానంతో వేడుకలను నిర్వహించిన కాపులూరు చెంచురామయ్య ఆచారిని నాయకులు పలువురు అభినందించారు. 50 మంది అంగన్వాడి చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షులు గణపతి కిషోర్ నాయుడు పార్టీ సభ్యత కార్డులను కాపులూరుకు అందజేశారు.నాలుగు నియోజకవర్గాలలో తిరుగులేని మెజార్టీ సాధించి, తెలుగుదేశం పార్టీని గెలిపించిన అందరివాడు గంగ ప్రసాద్ జన్మదిన వేడుకలను యల్లశిరిలో జరుపుకోవడం సంతోషంగా ఉందని చెంచు రామయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు దువ్వూరు భారతి రెడ్డి, గుంపర్ల చిన్నారావు, మైనారిటీ సెల్ నాయకులు షేక్ రషీద్, తెలుగుదేశం పార్టీ నాయకులు పోచారెడ్డి ప్రతాప్ రెడ్డి, గుండుబోయిన కస్తూరయ్య, నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగూరయ్య, గుండుబోయిన రామయ్య, తెలుగు యువత అధ్యక్షులు వెంకటరమణయ్య యాదవ్, వాటంబేటీ వెంకటేశ్వర్లు, పాస్టర్ జాన్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వే బ్రిడ్జి వద్ద జీపీ పుట్టిన రోజు వేడుకలు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండల కేంద్రంలోని జ్యోతి వే బ్రిడ్జి వద్ద ఆదివారం తెలుగుదేశం నాయకులు కొండేపాటి గంగాప్రసాద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చిల్లకూరు పట్టాభిరామిరెడ్డి,గూడూరు నియోజకవర్గ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి కొండా రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లురెడ్డి, లీలావతి బీసీ నాయకులు దాసరి రామ్ ప్రసాద్ యాదవ్, మండల పార్టీ కార్యదర్శి నెలటూరు చిరంజీవి, బెల్లంకొండ రాజేంద్ర, సోమశేఖర్, మల్లి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కాటూరు నవీన్ చంద్ర,మాజీ సర్పంచ్ రామూర్తి, మహిళా అధ్యక్షురాలు నెల్లటూరు సుప్రజ, కొట్టు సురేష్, గెద్ది మధు, కోడి బాలరమణయ్య, జగదీష్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి వెన్నెముఖ గంగాప్రసాద్ : ఎమ్మెల్యే



**గూడూరు. మేజర్‌న్యూస్:** పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగాప్రసాద్ తెలుగుదేశం పార్టీకి ఆయువు పట్టు లాంటి వారని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం క్యాంపు కార్యాలయంలో గంగాప్రసాద్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ పాశిం మాట్లాడుతూ గంగాప్రసాద్ తనకు అన్నీ తానై నిలిచి తన ఉన్నతికి పాటుపడ్డారని కొనియాడారు. తాను చేసే ప్రతి సాయం వెనుక గంగా ప్రసాద్ ఉన్నారని తెలిపారు. గూడూరు తోపాటు వెంకటగిరి, సూళ్లూరుపేట సత్యవేడు నియోజకవర్గాలకు పెద్ద దిక్కుగా మారారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి విజయంలో కీలక పాత్ర వహించారని తెలిపారు. గంగాప్రసాద్ ఎపుడూ బహిరంగంగా కనపడరని అయితే ప్రతి కార్యక్రమంలో తన ముద్ర కనిపిస్తుందని తెలిపారు. ఇంకా పలువురు నాయకులు గంగాప్రసాద్ వ్యక్తిత్వం కార్యదక్షత గురించి వివరించారు. అనంతరం సాయిరాం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేవం పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మైనారిటీ నాయకులు అబ్దుల్ రహీం, చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, తెలుగుదేశం నాయకులు దశరథరామిరెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, సుప్రజ, చిరంజీవి, శివకుమార్, పెప్పళ్ల అమరయ్య, పాదర్తి కోటారెడ్డి, బిజెపి నాయకులు పురుషోత్తమ్‌రెడ్డి, బాలకృష్ణంనాయుడు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

